
తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




హైదరాబాద్ | సంపుటి : 5 | సంచిక : 314 | ఎడిటర్ - డా. బి. అనిల్ కుమార్ | బుధవారం 27.05.2026 | పేజీలు : 12 | వెల : 6/-

## బంగ్లాదేశీ చొరబాటుదారులు తక్షణమే పారిపోండి

**- పశ్చిమ బెంగాల్ సీఎం సువేందు అధికారి**

- బంగ్లాదేశ్ అక్రమ వలసదారులకు సువేందు అధికారి డెడ్లీ వార్నింగ్
- మిమ్మల్ని జైళ్లలో పెట్టి, తిండి పెట్టి పోషించడం మాకు ఇష్టం లేదని వ్యాఖ్య
- చొరబాటుదారులను గుర్తించేందుకు రెడీ అవుతున్న యాక్షన్ ప్లాన్



## జాడ లేని నైరుతి రుతుపవనాలు

**- ఐఎండీ అంచనా తప్పింది!**

- కేరళ తీరాన్ని తాకని నైరుతి రుతుపవనాలు
- జూన్ 2 నుంచి 4 మధ్య ప్రవేశించే అవకాశం
- ఐఎండీ తాజా అంచనాలు వెల్లడి
- తీవ్రమైన ఎండలతో ప్రజల ఇబ్బందులు
- ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం




## ఔటర్ రింగ్ రోడ్డుపై తగలబడ్డ ఎయిర్ ఇండియా బస్సు

- పెద్ద అంబర్ పేట సమీపంలో ఎయిర్ ఇండియా బస్సులో అకస్మాత్తుగా చెలరేగిన మంటలు
- చాకచక్యంగా బస్సును రోడ్డు పక్కన ఆపేసిన డ్రైవర్
- ప్రమాదం కారణంగా రహదారిపై భారీగా నిలిచిన ట్రాఫిక్



# మొదటి తారీఖునే జీతాలు

- పంచాయతీలకు ఆర్థిక స్వతంత్రత
- బ్యాంకు ఖాతాల్లోకే పెన్షన్లు
- ప్రత్యేక నిధుల మంజూరు
- ఆలస్యమైతే సహించం
- సీఎం రేవంత్ ఆదేశాలు



విజేత, హైదరాబాద్ : రాష్ట్రంలోని 50 వేల మంది గ్రామ పంచాయతీ సిబ్బందికి ప్రతి నెలా మొదటి తారీఖునే జీతాలు చెల్లించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఐఏఎస్ అధికారులకు నెలనెలా సమయానికి జీతాలు అందినట్లే గ్రామ పంచాయతీ సిబ్బందికి కూడా వేతనాలు అందాలని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేస్తూ.. గ్రామ పంచాయతీ సిబ్బంది జీతాలు చెల్లించడానికి ప్రభుత్వం నుంచి ప్రతినెలా రూ. 50 కోట్లు ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తామని చెప్పారు. అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులు అనే తేడా లేకుండా ప్రభుత్వంలోని అన్ని శాఖల పరిధిలోని ఉద్యోగులకు మొదటి తారీఖునే జీతాలు అందేలా చూడాలని స్పష్టం చేశారు. సిబ్బంది జీతాలు ఒక్కరోజు ఆలస్యమైనా సహించబోమన్నారు. సొంత ఆదాయంపై గ్రామ పంచాయతీల స్వతంత్రతను నిర్వీర్యం చేస్తూ గత ప్రభుత్వం తొలగించిన నిబంధనను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చెప్పారు. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం, 2018 లోని సెక్షన్ 70 (3) ప్రతిపాదిత సవరణ ప్రకారం గ్రామ పంచాయతీ సొంత ఆదాయాన్ని (Own Source Revenue) ట్రెజరీ ఖాతాలో కాకుండా బ్యాంకు ఖాతాలో జమ చేసే విధంగా సవరణ చేయాలని అధికారులను ఆదేశించారు. పెన్షన్ల పంపిణీ విధానంపై కూడా ముఖ్యమంత్రి అధికారులకు కీలక ఆదేశాలిచ్చారు. పోస్టల్ శాఖ ద్వారా అందజేస్తున్న ప్రస్తుత పెన్షన్ పంపిణీ విధానాన్ని మార్చి నేరుగా లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని చెప్పారు. పెన్షన్లు అర్హులకు మాత్రమే అందేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా ఓటర్ గుర్తింపు కార్డు, ఆధార్, SEEEPC సర్వే డేటా ఆధారంగా పెన్షన్లను క్రమబద్ధీకరించాలని చెప్పారు. కొత్త పెన్షన్ల మంజూరు విషయంలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రి ధనసరి అనసూయ సీతక్క, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేతలపై వ్యాఖ్యల వివాదం

**- బస్సు డ్రైవర్‌పై వేటు.. విపక్షాల ఆగ్రహంతో వెనక్కి తగ్గిన ప్రభుత్వం**



విజేత, హైదరాబాద్ : తెలంగాణలోని జగిత్యాల జిల్లాలో కాంగ్రెస్ నేతల ధర్నాపై వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలతో ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్‌ను విధుల నుంచి తొలగించడం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపింది. ప్రతిపక్ష బీఆర్ఎస్ (BRS) నేతల నుంచి తీవ్ర విమర్శలు, ఒత్తిడి రావడంతో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జోక్యం చేసుకుని డ్రైవర్‌ను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఆదేశించారు.

**అసలేం జరిగిందంటే..**

**ఘటన నేపథ్యం:** సోమవారం జగిత్యాల నుంచి ధర్మపురికి బస్సు నడుపుతున్న డ్రైవర్ అశోక్, మార్గమధ్యంలో రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు పెట్రోల్, డీజిల్ ధరల పెంపును నిరసిస్తూ చేస్తున్న ధర్నాను చూశారు.

**డ్రైవర్ వ్యాఖ్యలు:** ఈ నిరసనను ఉద్దేశించి "ముందు రైతుల నుంచి మొక్కజొన్న, పత్తి వంటి పంట ఉత్పత్తులు కొనడంపై దృష్టి పెట్టండి" అని అశోక్ వ్యాఖ్యానించినట్లు ఆరోపణలు వచ్చాయి.

**ఉద్యోగం నుంచి తొలగింపు:** దీనిపై స్థానిక కాంగ్రెస్ నేత ఫిర్యాదు చేయడంతో, జగిత్యాల డిపో మేనేజర్ తక్షణమే స్పందించి, డ్రైవర్ అశోక్‌ను విధుల నుంచి తొలగించాలని ప్రైవేట్ బస్సు యజమానికి ఆదేశాలు జారీ చేశారు.

2 ▸▸

## కర్ణాటక పీఠంపై ఉత్కంఠ..

### డీకే శివకుమార్ వైపుప్రియాంక మొగ్గు?

- ఢిల్లీలో కాంగ్రెస్ అధిష్ఠానం అత్యవసరంగా సమావేశం
- సిద్ధరామయ్య వయస్సు, పాలనపై చర్చ జరిగినట్లు సమాచారం
- 72 గంటల్లో తుది నిర్ణయం వచ్చే అవకాశం
- వొక్కలిగ సామాజిక వర్గం డీకేకు కలిసొచ్చే ఛాన్స్





## ఇందిరమ్మ ఇళ్ల పేరుతో కాంగ్రెస్ మోసం..

**రియల్ ఎస్టేట్ కుదేలైంది: రాంచందర్ రావు**

విజేత, హైదరాబాద్ : ఇందిరమ్మ ఇళ్ల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని, గత కేసీఆర్ సర్కార్‌లాగే వ్యవహరిస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు విమర్శించారు. ఎంఐఎం ఒత్తిడితోనే మున్సిపల్ కార్పొరేషన్‌ను మూడు ముక్కలు చేశారని, డివిజన్ల ఏర్పాటుపై అధికారులకే స్పష్టత లేదని ఆయన మండిపడ్డారు. నగరంలో తాగునీటి ఎద్దడి, కాలుష్యం, వరద సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ సర్కార్ పూర్తిగా విఫలమైందన్నారు. బీఆర్ఎస్ పాలనలో నేతలు రియల్ ఎస్టేట్ పేరుతో జేబులు నింపుకోగా, ఇప్పుడు ఆ రంగం కుదేలైందని ఆరోపించారు. అవినీతి రహిత పాలనతో హైదరాబాద్‌ను విశ్వనగరంగా మార్చడం ఒక్క బీజేపీకే సాధ్యమని స్పష్టం చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలకు ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.

### ఎంజీబీఎస్‌లో ఆర్టీసీ బస్సులో మంటలు.. తప్పిన పెను ప్రమాదం



2 ▸▸

### అంతరిక్షంలోకి మానవ పిండాలు.. చైనా సంచలన ప్రయోగం!



2 ▸▸

### బండి భగీరథ్‌కు 3 రోజుల పోలీస్ కస్టడీ



2 ▸▸

# బండి భగీరథ్‌కు 3 రోజుల పోలీస్ కస్టడీ

మొదటిపేజీ తరువాయి..
విజేత, హైదరాబాద్ : బండి భగీరథ్‌కు పోక్సో కేసుకు సంబంధించి మల్కాజ్‌గిరి కోర్టు మూడు రోజుల పోలీసు కస్టడీ విధించింది. ఈ మేరకు మంగళవారం ప్రాసిక్యూషన్ పిటిషన్‌పై న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది. విచారణ కోసం భగీరథ్‌ను వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోరగా, కోర్టు మూడు రోజులకు మాత్రమే అనుమతించింది. దీంతో ప్రస్తుతం చర్లపల్లి జైలులో ఉన్న భగీరథ్‌ను పేట్‌బషీరాబాద్ పోలీసులు కస్టడీలోకి తీసుకుని విచారించనున్నారు. అంతకుముందు, పోలీసు కస్టడీ పిటిషన్‌ను భగీరథ్ తరపు న్యాయవాది కరుణాసాగర్ వ్యతిరేకించారు. ఒకవేళ కస్టడీకి అనుమతిస్తే ఉదయం 10 నుంచి సాయంత్రం 5:30 గంటల మధ్య మాత్రమే విచారణ జరపాలని, విచారణకు ముందు, తర్వాత వైద్య పరీక్షలు నిర్వహించాలని కోరారు. విచారణ సమయంలో బలవంతపు పద్ధతులు వాడకుండా పోలీసులను ఆదేశించాలని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు. మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడన్న ఆరోపణలపై మే 8న భగీరథ్‌పై పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో పోక్సో చట్టం కింద కేసు నమోదైంది. బాధితురాలి వాంగ్మూలం తర్వాత పోలీసులు కేసులో కఠినమైన సెక్షన్లను జోడించారు. మే 16న హైకోర్టులో మధ్యంతర రక్షణ లభించకపోవడంతో పోలీసులు భగీరథ్‌ను అరెస్ట్ చేశారు. అయితే, తన కుమారుడు పోలీసుల ఎదుట లొంగిపోయాడని బండి సంజయ్ తెలిపారు. నేరం అంగీకరించిన తర్వాతే అరెస్ట్ చేశామని పోలీసులు పేర్కొన్నారు. అనంతరం కోర్టు అతనికి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది.

# అంతరిక్షంలోకి మానవ పిండాలు..
## చైనా సంచలన ప్రయోగం..!

మొదటిపేజీ తరువాయి..
విజేత, హైదరాబాద్ : మానవ భవిష్యత్తు, అంతరిక్ష పరిశోధనల చరిత్రలో చైనా ఒక కీలక ముందడుగు వేసింది. తొలిసారిగా మానవ కృత్రిమ పిండాలను అంతరిక్షంలోకి పంపి, వాటి అభివృద్ధిపై ఒక సంచలన ప్రయోగానికి శ్రీకారం చుట్టింది. మే 10న లాంగ్ మార్చ్ 7 రాకెట్ ద్వారా ప్రయోగించిన తియాన్‌జౌ-10 మిషన్, ఈ కృత్రిమ పిండాలను తియాన్‌గాంగ్ స్పేస్ స్టేషన్‌కు విజయవంతంగా చేర్చింది. అంతరిక్ష కేంద్రంలో సూక్ష్మ గురుత్వాకర్షణ (మైక్రో గ్రావిటీ) వాతావరణంలో ఈ పిండాల నమూనాలు సుమారు 5 రోజుల పాటు అభివృద్ధి చెందాయి. అనంతరం, తదుపరి విశ్లేషణ కోసం వాటిని ప్రత్యేక పద్ధతిలో భద్రపరిచారు. ఇదే సమయంలో భూమిపై కూడా కొన్ని నమూనాలను పెంచి, అంతరిక్షంలోని వాటితో పోల్చి చూడనున్నారు. ఈ ప్రయోగంలో భాగంగా జెబ్రాఫిష్, ఎలుకల పిండాలను కూడా పంపారు. అయితే, ఇవి నిజమైన మానవ పిండాలు కావని చైనీస్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ పరిశోధకులు స్పష్టం చేశారు. మానవ మూల కణాల నుంచి ప్రయోగశాలలో సృష్టించిన ఈ నమూనాలు, పిండం అభివృద్ధిలోని తొలి దశలను (సుమారు 14-21 రోజులు) మాత్రమే పోలి ఉంటాయని, ఇవి శిశువుగా మారే అవకాశం లేదని తేల్చి చెప్పారు. అంతరిక్షంలో ఉండే తీవ్రమైన రేడియేషన్, గురుత్వాకర్షణ లేకపోవడం వంటి పరిస్థితులు మానవ పునరుత్పత్తిపై ఎలాంటి ప్రభావం చూపుతాయో తెలుసుకోవడమే ఈ ప్రయోగం ముఖ్య ఉద్దేశం. భవిష్యత్తులో చంద్రుడు, అంగారకుడిపై మానవ కాలనీలు ఏర్పాటు చేయాలన్నా, సుదీర్ఘ అంతరిక్ష ప్రయాణాలు చేపట్టాలన్నా ఈ తరహా పరిశోధనలు అత్యంత కీలకం కానున్నాయి. ఈ ప్రయోగం ఫలితాలు, అంతరిక్షంలో మానవ మనుగడకు సంబంధించిన అనేక ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వగలవని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

# ఎంజీబీఎస్‌లో ఆర్టీసీ బస్సులో మంటలు.. తప్పిన పెను ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..
విజేత, హైదరాబాద్ : హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్ లో మంగళవారం ఉదయం పెను ప్రమాదం తప్పింది. ఆగి ఉన్న ఒక ఆర్టీసీ బస్సులో అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ఆర్టీసీ సిబ్బంది వెంటనే స్పందించి మంటలను అదుపు చేయడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. వివరాల్లోకి వెళితే.. గద్వాల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు మహబూబ్‌నగర్, గద్వాల వైపు వెళ్లే ప్లాట్‌ఫామ్ వద్ద నిలిపి ఉంది. ప్రయాణికులు బస్సు ఎక్కేందుకు సిద్ధమవుతున్న సమయంలో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. దీంతో బస్సులో ఉన్నవారు, సమీపంలోని ప్రయాణికులు భయంతో కేకలు వేస్తూ పరుగులు తీశారు. సమాచారం అందుకున్న వెంటనే అక్కడే ఉన్న ఆర్టీసీ సిబ్బంది అప్రమత్తమయ్యారు. వెంటనే నీళ్లు చల్లి మంటలు బస్సు మొత్తం వ్యాపించకుండా ఆర్పేశారు. సిబ్బంది సత్వర స్పందనతో ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా పెను ప్రమాదం తప్పిందని అధికారులు తెలిపారు. ఈ ఘటనతో ఎంజీబీఎస్‌లో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# కాంగ్రెస్ నేతలపై వ్యాఖ్యల వివాదం
## బస్సు డ్రైవర్‌పై వేటు.. విపక్షాల ఆగ్రహంతో వెనక్కి తగ్గిన ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి..
డ్రైవర్ అశోక్ వివరణ : తాను ఏ రాజకీయ పార్టీని లేదా నాయకుడిని విమర్శించలేదని అశోక్ స్పష్టం చేశారు. ధర్నాలో ఉన్న తన గ్రామానికి చెందిన వ్యక్తితో మాట్లాడుతూ.. రైతుల సమస్యలపై మాత్రమే ప్రస్తావించానని ఆయన వివరణ ఇచ్చారు.

బీఆర్ఎస్ తీవ్ర ఆగ్రహం : ఈ ఘటనపై ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ తీవ్ర స్థాయిలో మండిపడింది.

హరీశ్ రావు, కవిత: రైతు బిడ్డగా రైతుల ఆవేదనను వ్యక్తపరిచినందుకు ఉపాధిని లాక్కోవడం అప్రజాస్వామికమని మాజీ మంత్రి హరీశ్ రావు, ఎమ్మెల్సీ కవిత ధ్వజమెత్తారు. ప్రశ్నించిన వారి ఉద్యోగాలు పీకేయడమే ప్రజా ప్రభుత్వమా అని నిలదీశారు.

ఆర్టీసీ ఆర్ఎంతో భేటీ: బీఆర్ఎస్ నేతలు గంగుల కమలాకర్, జీవన్ రెడ్డి తదితరులు ఆర్టీసీ రీజనల్ మేనేజర్‌ను కలిసి డ్రైవర్‌ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

వివాదానికి తెరదించిన మంత్రి పొన్నం ప్రభాకర్ : విపక్షాల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తడంతో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ వివాదంపై స్పందించారు. డ్రైవర్ అశోక్‌పై తీసుకున్న చర్యలను వెనక్కి తీసుకోవాలని యాజమాన్యాన్ని ఆదేశించారు.

మంత్రి కీలక వ్యాఖ్యలు:
"డ్రైవర్ అశోక్ ఆర్టీసీ ఉద్యోగి కాదు, అద్దె బస్సు డ్రైవర్ మాత్రమే. అయినా అతను రైతుల పక్షాన మాట్లాడాడు.. దానిని మేము స్వాగతిస్తున్నాం. అతడిని ఉద్యోగం నుంచి తొలగించవద్దని బస్సు యాజమాన్యానికి సూచించాం."

ధాన్యం కొనుగోలు విషయంలో కేంద్రం నిర్లక్ష్యంగా ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకుంటోందని మంత్రి పేర్కొన్నారు. ఈ చిన్న సంఘటనను విపక్షాలు రాజకీయం చేయవద్దని ఆయన హితవు పలికారు. మంత్రి ఆదేశాలతో బస్సు డ్రైవర్ అశోక్ తిరిగి తన విధుల్లో చేరనున్నారు.

# కర్ణాటక పీఠంపై ఉత్కంఠ.. డీకే శివకుమార్ వైపుప్రియాంక మొగ్గు?

మొదటిపేజీ తరువాయి..
కర్ణాటక కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి మార్పు ఊహాగానాలు మళ్లీ జోరందుకున్నాయి. ప్రస్తుత సీఎం సిద్ధరామయ్య స్థానంలో డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌ను కూర్చోబెట్టాలని అధిష్ఠానం యోచిస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు ఢిల్లీలో కీలక నేతల మధ్య సుదీర్ఘ చర్చలు నడుస్తున్నట్లు తెలుస్తోంది. కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌లు ఢిల్లీ చేరుకున్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్ వీరితో విడివిడిగా సమావేశమైనట్లు సమాచారం. 2028 ఎన్నికల లోపు ఇద్దరు నేతల మధ్య విభేదాలు పార్టీని దెబ్బతీయకుండా చూడాలని అధిష్ఠానం భావిస్తున్నట్లు టాక్. డీకే శివకుమార్‌కు సీఎం పదవి ఇవ్వాలని ప్రియాంకా గాంధీ గట్టిగా పట్టుబడుతున్నట్లు కాంగ్రెస్ వర్గాల ద్వారా తెలుస్తోంది. రాబోయే 72 గంటల్లో దీనిపై స్పష్టత వచ్చే ఛాన్స్ ఉందని భావిస్తున్నారు. ఊహాగానాలు సహజమేనని సిద్ధరామయ్య కొట్టిపారేయగా మంచి రోజులు వస్తాయని డీకే శివకుమార్ వ్యాఖ్యానించడం గమనార్హం.

# బంగ్లాదేశీ చొరబాటుదారులు తక్షణమే పారిపోండి
## - పశ్చిమ బెంగాల్ సీఎం సువేందు అధికారి

మొదటిపేజీ తరువాయి..
విజేత, పశ్చిమ బెంగాల్ : పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో, అంతర్గత భద్రతా వ్యవహారాలలో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్రంలో అక్రమంగా నివసిస్తున్న బంగ్లాదేశీ వలసదారులకు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి కఠిన హెచ్చరికలు జారీ చేశారు. అక్రమ చొరబాటుదారులను ఏరిపారేసే చర్యలను ముమ్మరం చేయాలని ఆయన అధికారులను ఆదేశిస్తూ.. "బంగ్లాదేశీ చొరబాటుదారులు ఎవరైనా ఉంటే వేగంగా ఇక్కడి నుంచి పారిపోండి. మిమ్మల్ని జైళ్లలో పెట్టి, మా ప్రజాధనంతో తిండి పెట్టి పోషించడం మాకు ఎంతమాత్రం ఇష్టం లేదు. మా డబ్బును ఎందుకు వృథా చేయాలి?" అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీ ప్రధాన ఎన్నికల హామీలలో ఒకటైన అక్రమ వలసదారుల ఏరివేతపై ఇప్పుడు సువేందు సర్కార్ పూర్తి స్థాయిలో యాక్షన్ ప్లాన్‌ను అమలు చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా చొరబాటుదారులను గుర్తించి, వారిని నిర్బంధించడానికి ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అక్రమంగా ఉంటున్న బంగ్లాదేశీయులతో పాటు రోహింగ్యాలను కూడా కచ్చితంగా గుర్తించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు వెళ్లాయి. ఈ మేరకు బెంగాల్‌లోని అన్ని జిల్లాల కలెక్టర్లకు ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి లిఖితపూర్వక మార్గదర్శకాలు జారీ అయ్యాయి. నిర్బంధ కేంద్రాల ఏర్పాటు కోసం అనువైన స్థలాలను తక్షణమే అన్వేషించాలని జిల్లా యంత్రాంగాలను ఆదేశించారు.

# జాడ లేని నైరుతి రుతుపవనాలు..
## - ఐఎండీ అంచనా తప్పింది!

మొదటిపేజీ తరువాయి..
విజేత, హైదరాబాద్ : దేశవ్యాప్తంగా రైతులు, ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న నైరుతి రుతుపవనాల రాక ఆలస్యం కానుంది. మే 26న కేరళ తీరాన్ని తాకుతాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ముందుగా అంచనా వేసినప్పటికీ, అందుకు అనువైన పరిస్థితులు ఇంకా ఏర్పడలేదని తెలుస్తోంది. దీంతో రుతుపవనాలు సాధారణ తేదీ అయిన జూన్ 1 కంటే కొద్దిగా ఆలస్యంగా, అంటే జూన్ 2 నుంచి 4 మధ్య కేరళలోకి ప్రవేశించే అవకాశం ఉందని ఐఎండీ తాజా అంచనాలు సూచిస్తున్నాయి. రుతుపవనాల ఆగమనాన్ని ప్రకటించడానికి కొన్ని నిర్దిష్ట ప్రమాణాలు అవసరం. కేరళలోని 14 కేంద్రాలలో కనీసం 60 శాతం కేంద్రాల్లో వరుసగా రెండు రోజుల పాటు 2.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాలి. దీంతో పాటు గాలి వేగం, మేఘాల సాంద్రత వంటివి కూడా అనుకూలంగా ఉండాలి. అయితే, మే 25 నాటికి ఈ పరిస్థితులు ఇంకా ఏర్పడలేదని ఐఎండీ తెలిపింది. ప్రస్తుతం కేరళలోని తిరువనంతపురం, కొల్లాం, అలప్పుళ, ఎర్నాకుళం జిల్లాల్లో సాధారణంగా కురిసే తొలకరి జల్లులు పడుతున్నాయి. ఒకవైపు రుతుపవనాల రాక ఆలస్యం అవుతుండగా, మరోవైపు ఉత్తర, మధ్య, పశ్చిమ భారతదేశంలో తీవ్రమైన వేడిగాలులు ప్రజలను అల్లాడిస్తున్నాయి. ఢిల్లీలో పగటి ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటుతున్నాయి. రుతుపవనాలు కేరళను తాకిన తర్వాత కూడా, ఉత్తర దిశగా వాటి కదలిక నెమ్మదిగా, తీవ్రత తక్కువగా ఉండే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ ఏడాది ఎల్ నినో ప్రభావంతో దేశవ్యాప్తంగా వర్షపాతం సాధారణం కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ ఇప్పటికే హెచ్చరించింది. ఈ నేపథ్యంలో, కొన్ని రోజుల ఆలస్యం పెద్ద సమస్య కాకపోయినా, మొత్తం సీజన్‌లో వర్షపాతం ఎలా ఉంటుందనేది ఆందోళన కలిగిస్తోంది. దేశ వార్షిక వర్షపాతంలో 70 శాతం వాటా అందించే నైరుతి రుతుపవనాల కదలికపై ఇప్పుడు అందరి దృష్టి నెలకొంది.

# హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై తగలబడ్డ ఎయిర్ ఇండియా బస్సు



మొదటిపేజీ తరువాయి..
విజేత, హైదరాబాద్ : హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై ఈరోజు ఒక ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. పెద్ద అంబర్‌పేట సమీపంలో ఓఆర్‌ఆర్‌పై ప్రయాణిస్తున్న ఎయిర్ ఇండియా సంస్థకు చెందిన ఒక బస్సులో అకస్మాత్తుగా భారీగా మంటలు చెలరేగాయి. బస్సు వేగంగా వెళుతున్న సమయంలో ఒక్కసారిగా వాహనం వెనుక భాగం నుంచి దట్టమైన పొగలు రావడాన్ని లోపల ఉన్న ప్రయాణికులు గమనించారు. ప్రయాణికులు వెంటనే డ్రైవర్‌ను అప్రమత్తం చేయడంతో, ఆయన క్షణాల వ్యవధిలో చాకచక్యంగా వ్యవహరించి బస్సును రోడ్డు పక్కన నిలిపివేశాడు. ప్రయాణికులు కిందకు దిగుతుండగానే మంటలు బస్సు మొత్తానికి వేగంగా వ్యాపించాయి. ఓఆర్‌ఆర్‌పై బస్సు విపరీతమైన మంటలతో, భారీగా ఎగసిపడుతున్న పొగలతో తగలబడుతుండటంతో ఆ మార్గంలో వెళుతున్న ఇతర వాహనదారులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ ప్రమాదం కారణంగా రహదారిపై భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజన్లతో సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ప్రాథమిక అంచనా ప్రకారం బస్సులో ఏర్పడిన షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని భావిస్తున్నారు. ప్రస్తుతం పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

విజేత
రంగారెడ్డి
రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి

# రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- **డీజిల్ పెట్రోల్ పెంచుతున్న మోడీ ప్రభుత్వం**
- **ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి.**
- **మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి, నియోజకవర్గ సభ్యత్వ నమోదు ఇంచార్జి గట్టు రామచంద్రరావు, మాజీ ఎమ్మెల్యే ఆనంద్**







విజేత, వికారాబాద్ ప్రతినిధి : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పండించిన పంట కొనకుండా మోసం చేస్తుందని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి అన్నారు. మంగళవారం ఎన్నెపల్లి లోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, వికారాబాద్ నియోజకవర్గ సభ్యత్వ నమోదు ఇంచార్జ్ గట్టు రామచంద్రరావు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ విధిగా పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. అనంతరం వారు మీడియా సమావేశం ఏర్పాటు చేసి ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని అన్నారు. గురుకులాలలో పిల్లలు చనిపోతే పట్టించుకున్న పాపాన రేవంత్ రెడ్డి ప్రభుత్వం పోవడం లేదని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మర్చిపోయారని అన్నారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని అన్నారు. మహిళలను కోటీశ్వరులను చేస్తామని గొప్పలు చెప్పుకోవడం తప్ప ఏమీ లేదని అన్నారు. కెసిఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలు కోరుచున్నారని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం లేని లోటు ప్రస్తుతం కనిపిస్తుందని అన్నారు. రైతులకు ఎరువులను పంపిణీ చేయని దీన స్థితిలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా కాకుండా కొడంగల్ కె ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తున్నాడని అన్నారు. వికారాబాద్ ఎమ్మెల్యే, శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్యమంత్రితో మాట్లాడి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేయాలని అన్నారు. లేనిపక్షంలో ప్రజలు వారిని తరిమికొట్టే పరిస్థితి దగ్గర్లో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగేందర్ గౌడ్, శుభప్రద పటేల్, విజయ్ కుమార్, కౌన్సిలర్ కడియం వేణుగోపాల్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మేక చంద్రశేఖర్ రెడ్డి, కుమ్మరి పల్లి గోపాల్ ముదిరాజ్, మహిపాల్ రెడ్డి, ఆర్ మల్లేశం,షఫీ, సుభాన్ రెడ్డి, గయాజ్, రాజు గుప్తా, జైపాల్ రెడ్డి, పడగల అశోక్, అనిల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 27 నుంచి పాలీసెట్ కౌన్సిలింగ్



విజేత, మేడ్చల్ ప్రతినిధి, మే 26 : తెలంగాణ రాష్ట్రంలోని అన్ని పాలిటెక్నిక్ కళాశాలలలో ఇంజనీరింగ్ డిప్లొమా కోర్స్ లలో ప్రవేశానికి గాను ఈ నెల 27 వ తేదీ నుంచి పాలీసెట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు మేడ్చల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ జి. అరుంధతి తెలియచేసారు. శనివారం పాలీసెట్ ఫలితాలు వెలవడగా కోర్స్ లలో ప్రవేశాలకు గాను మొదటిదశ కౌన్సిలింగ్ కు గాను ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆమె పేర్కొన్నారు. మంగళవారం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ నెల 27 నుంచి 31 వరకు జరిగే ప్రక్రియలో విద్యార్థులు తమ పేర్లను ఆన్లైన్లో వివరాలను నమోదు చేసుకొని, ఫీజు చెల్లించి స్లాట్ బుకింగ్ చేసుకోవాలని ఆమె సూచించారు. స్లాట్ బుకింగ్ ప్రకారం నిర్నీత సమయానికి అభ్యర్థులు పాలీసెట్ 2026 ర్యాంక్ కార్డు, హాల్ టికెట్, స్టడీ సర్టిఫికెట్స్, కుల, ఆదాయ, ధ్రువీకరణ పత్రాలు, 3జతల సర్టిఫికెట్ల జీరాక్స్ కాపీలను వెంట తీసుకురావాలని ప్రిన్సిపాల్ అరుంధతి వివరించారు.

ఉచిత నమోదు : గిర్మాపూర్ లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో కౌన్సిలింగ్ కు హాజరయ్యే విద్యార్థులకు ఉచిత నమోదు, స్లాట్ బుకింగ్ సౌకర్యం కల్పించినట్లు అరుంధతి తెలిపారు.

హెల్ప్ లైన్ సెంటర్ : పాలీసెట్ కౌన్సిలింగ్ కు హాజరయ్యే విద్యార్థులకు ధ్రువపత్రాల పరిశీలనకు గాను హెల్ప్ లైన్ ఏర్పాటు చేసినట్లు మేడ్చల్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ జి. అరుంధతి పేర్కొన్నారు

# తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలు అందేలా పోరాటం

- **తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాచం సత్యనారాయణ.**
- **తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయసమ్మేళనం.**
- **ఉద్యమకారులకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుండి రాష్ట్రవ్యాప్తంగా వారికి గుర్తింపు పత్రాలు.**





విజేత, ఇబ్రహీంపట్నం : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి వారి సంక్షేమానికి కృషి చేయాలని కాచం సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల గుర్తింపు – సంక్షేమం చర్చ గోష్టి ఉద్యమకారుల ఆత్మీయసమ్మేళనం కార్యక్రమం ను మంగళవారం ఇబ్రహీంపట్నం వైష్ణవి గార్డెన్ లో ఉద్యమకారుల సంక్షేమ సంఘం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షులు బండి మహేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాచం సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉద్యమ వీరులను గుర్తించేందుకు ఉద్యమకారులకు గుర్తింపు పత్రాలు ఇస్తున్నాము అన్నారు. ఈ సంఘం ఏ రాజకీయ పార్టీలకు సంబంధించింది కాదని, ఉద్యమకారుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. ప్రభుత్వం ఉద్యమకారుల త్యాగాలను గుర్తించి వారి సంక్షేమం కోసం నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మలిదశ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించి మొట్టమొదటిగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుండి రాష్ట్రవ్యాప్తంగా వారికి గుర్తింపు పత్రాలు అందజేయడం జరుగుతుందని రానున్న రోజుల్లో ఈ పత్రాలు పొందిన వారికి ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలు అందేలా పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లె వినయ్ కుమార్, తెలంగాణ ఉద్యమ రాష్ట్ర నాయకులు డబ్బికారి శ్రీనివాస్, బర్ల జగదీశ్వర్ యాదవ్, స్టీరింగ్ కమిటీ సభ్యులు కో కన్వీనర్లు మడుపు వేణుగోపాల రావు, సూరమోని సత్యనారాయణ ఆముదాల యాదగిరి, పసునూరి వినోద్ గుప్తా, మంత్రి నరసింహ, హనుమండ్ల కిష్టయ్య, హనుమండ్ల సత్యనారాయణ, కొందరు రఘుపతి, బచ్చు శ్రీనివాస్ గుప్తా, రఘుపతి ఆరుట్ల, లాలా గారి జంగయ్య, టీజీ ఆర్టీసీ నాయకులు శ్రీనివాస్ గౌడ్, చెరుకూరి నరసింహ, జర్నలిస్టు నాయకులు, చీమల రామకృష్ణ యాదవ్, అచ్చన్న శంకర్, సర్పంచులు శ్రీశైలం, దూసరి రమేష్, ముదిగొండ అజయ్, ముదిగొండ రవి, తోపాటు మహిళా నాయకులు, డాక్టర్ జేఏసీ నాయకులు అశోక్, ఉద్యోగ జేఏసీ నాయకులు మహ్మద్ గౌస్, ఆదిల్, జక్క సంపత్, బసపురం శేషగిరి, తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అశోక్ ముదిరాజ్



విజేత,వికారాబాద్ ప్రతినిధి : వికారాబాద్ డిఎస్పి అంజయ్యను కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ జిల్లా నాయకులు అశోక్ ముదిరాజ్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అశోక్ ముదిరాజ్ డి.ఎస్.పి అంజయ్యను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా అశోక్ ముదిరాజ్ డిఎస్పి తో మాట్లాడుతూ వికారాబాద్ నియోజకవర్గంలో శాంతి భద్రతలు పరిరక్షణకై సహకరించాలని బక్రీద్ పండుగను పురస్కరించుకొని పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకునే విధంగా చర్యలు తీసుకోవాలని వారు సూచించారు.

# మహిళా అభివృద్దే తెలంగాణ అభివృద్ధి

## - కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి.



విజేత, ఇబ్రహీంపట్నం : కోటి మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి అన్నారు. మండల పరిధి లోని మంగళవారం ఎలిమినేడు గ్రామంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల మహిళలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజాగా తీసుకున్న నిర్ణయం పై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా స్వయం సహాయక సంఘాల కోసం 8 వేల ఇంద్ర స్త్రీ శక్తి భవనాలకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయడం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అభివర్ణించారు మహిళ సంఘాలకు బ్యాంకు రుణాల లింకేజీని ఐదు నుంచి పది లక్షల వరకు పెంచినట్లు 2034 నాటికి కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో తన ప్రభుత్వం ముందుకు వెళ్తున్నట్టు మల్రెడ్డి తెలిపారు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను ప్రతి మహిళా ఉపయోగించుకొని ఆర్థికంగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక

## - అధ్యక్షులుగా కొండ్రు బాలరాజ్, ప్రధాన కార్యదర్శిగా మేడిపల్లి రఘు.



విజేత, ఇబ్రహీంపట్నం :– రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో వరసిద్ధి వినాయక భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా కొండ్రు బాల్ రాజ్, గౌరవ అధ్యక్షులుగా సుదం మల్లేశం సాగర్, ఉపాధ్యక్షులుగా సూరంపల్లి ప్రభాకర్ సాగర్, ప్రధాన కార్యదర్శి మేడిపల్లి రఘు, సంయుక్త కార్యదర్శి మల్లెల దశరథ, కోశాధికారి ఖానపురం శ్రీనివాస్ సాగర్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బాల్ రాజ్ మాట్లాడుతూ... భవన నిర్మాణ కార్మికులకు ఎలాంటి ఇబ్బంది కలిగినా కమిటీ అందుబాటులో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు ప్రకాష్, నర్సింగ్ రావ్, అశోక్ సాగర్, సురేష్, సలహా దారులుగా రాములు, సత్తయ్య, గోవర్ధన్, రమేష్, రమేష్,రాములు, సాంబయ్య, నాగరాజు, ఖాసీం, శంకరయ్య, కృష్ణ, శేఖర్ సాగర్, మహేష్, ఖరీం, నల్ల రాములు, రాములు, పి.రాములు, రవి మేస్త్రీలు తదితరులు పాల్గొన్నారు

విజేత
వరంగల్
వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి, జనగాం

## ఐసిడిఎస్ సూపర్వైజర్ మాధవి ఆధ్వర్యంలో బాల్య వివాహం - బతుకు ఆగం ప్రోగ్రాం..



విజేత, మొగుళ్లపల్లి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం పిడిసిల్ల గ్రామపంచాయతీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 డేస్ సందర్భంగా కలెక్టర్ జిల్లా సంక్షేమ అధికారి ఆదేశాల మేరకు బాల్య వివాహం–బతుకు ఆగం అనే ప్రోగ్రాం ఐసిడిఎస్ సూపర్వైజర్ మాధవి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచి నైనా కంటి మమత సమక్షంలో కిశోర బాలికలకు మరియు మహిళలకు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది .ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ శ్రీమతి శ్యామల,చైల్డ్ హెల్ప్ లైన్ నుండి చరణ్ సఖి కౌన్సిలర్ మాధవి, సి హెచ్ ఈ డబ్ల్యూ నుండి మమత, మరియు భరోసా టీం పాల్గొన్నారు.

## నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు..



విజేత, చిట్యాల : జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం చింతకుంట రామయ్యపల్లి గ్రామంలో ఎంఎన్ఆర్ఇజిఎస్ నిధుల రూ.20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవన కార్యాలయాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు.గ్రామాభివృద్ధిలో పంచాయతీ కార్యాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మటిక సుజాత రవీందర్, పంచాయతీరాజ్ ఈఈ,మండల తహసీల్దార్, ఎంపిడిఓ,మండల పార్టీ అధ్యక్షులు గుట్ల తిరుపతి కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మధువంశీ కృష్ణ ముఖ్య నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వడదెబ్బతో యువకుడు మృతి



విజేత, వెంకటాపురం, నూగురు : వెంకటాపురం మండలంలోని సుర వీడు గ్రామ పంచాయతీ సురవీడు కాలనీ గ్రామానికి చెందిన తాటి నరేష్. (34) వడదెబ్బతో మృతి చెందిన ఘటన విషాదం నిలిపింది సోమవారం. ఉదయం నుంచి సాయంత్రం వరకు తాటి నరేష్ ఇసుక తోలకం పనుల కోసం వెళ్లడం జరిగింది. సాయంత్రం తోలకం ముగించుకొని 8 గంటల సమయంలో ఇంటికి చేరుకున్నాడు కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేసి నిద్రపోయాడు మంగళవారం ఉదయం అతని భార్య తాటి భవాని నిద్ర లేచి చూడగా మంచంపై అపస్మారక స్థితిలో ఉండగా అప్పటికే నరేష్ మృతి చెందినట్టు గుర్తించారు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు. రోజంతా మండు టెండలో పని చేయడం వలన వడదెబ్బ తగిలి నిద్రలోని మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు భావిస్తున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని వెంకటాపురం ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ ఘటనపై వెంకటాపురం ఎస్ఐ. తిరుపతిరావు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## బాలల హక్కుల సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు..



విజేత, జయశంకర్ భూపాలాపల్లి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలోని ఐ.డీ.ఓ.సీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ జయశంకర్ భూపాలపల్లి ఆధ్వర్యంలోనిర్వహించిన స్నేహ బాలల హక్కుల సదస్సు మరియు మాక్ పార్లమెంట్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ముఖ్య అతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు శ్రీ గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.చిన్నారుల్లో నాయకత్వ లక్షణాలు,సామాజిక బాధ్యత, ప్రజాస్వామ్యంపై అవగాహన పెంపొందించేందుకు మాక్ పార్లమెంట్ వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. విద్యార్థులు మంచి లక్ష్యాలతో ముందుకు సాగి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ పిడి డి.డబ్ల్యూ.ఓ శ్రీమతి మల్లీశ్వరి, ,మున్సిపల్ చైర్మన్ శ్రీ బుర్ర కొమురయ్య గౌడ్ , తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్లు ప్రత్యేక అధికారులుగా వ్యవహరించి ధాన్యం కొనుగోళ్లు ప్రక్రియ వేగంగా జరిగేలా చూడాలి - జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



విజేత, జయశంకర్ భూపాలపల్లి : జయశంకర్ భూపాలాపల్లి ఐడిఓసీ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఆర్డీఓలు, తహసీల్దార్లు, రైస్ మిల్లర్లు, ఏ.పి.ఎం లు, పిఏసిఎస్ సి.ఈ.ఓ లతో ధాన్యం కొనుగోళ్ల పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలో ధాన్యం కొనుగోళ్లు జాప్యం లేకుండా జరిగేందుకు తహసీల్దార్లు ప్రత్యేక అధికారులుగా వ్యవహరించి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. మిగతా జిల్లాలతో పోలిస్తే మనజిల్లాలో పంటల కోతలు లేటుగా జరుగుతాయని కాబట్టి ఈ నెల చివరి వరకు ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యేలా చూడాలని స్పష్టంచేశారు. లారీల కొరత ఉన్న చోట ట్రాక్టర్ల ద్వారా మిల్లులకు తరలించాలని సూచించారు.స్వచ్ఛందంగా ట్రాక్టర్ల ద్వారా రైతులు ధాన్యం మిల్లులకు తరలిస్తే ట్రాక్టర్ ఛార్జీలు చెల్లిస్తామని తెలిపారు. గోదాముల కొరత లేకుండా ఉండేందుకు పత్తి మిల్లులను సైతం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఏ.పి.ఎం లు, పిఏసిఎస్ సిఈఓ లు ట్యాబ్ ఎంట్రి త్వరిత గతిన పూర్తి చేసి గోదాములకు ,మిల్లులకు తరలించాలని సూచించారు. తహసిల్దార్లు ప్రతి మిల్లు దగ్గర రెవెన్యూ సిబ్బందిని నియమించి పటిష్ఠ పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యాన్ని కాంటా వేసి గన్ని సంచులలో నింపి టార్పాలిన్లను కప్పి ఉంచాలని సూచించారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి కొనుగోళ్లు నిర్ణీత సమయానికి పూర్తయ్యేలా చూడాలని గన్ని సంచుల కొరత, టార్పాలిన్ ల కొరత ఉంటే వెంటనే పై అధికారులకు సమాచారం అందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, డిఆర్డీఓ బాల కృష్ణ, ఆర్డీఓలు హరికృష్ణ, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు,గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యము - ఎమ్మెల్యే గండ్రసత్యనారాయణ రావు



విజేత, మొగుళ్ళపల్లి : భూపాలపల్లి నియోజకవర్గంలోని మొగుళ్ళపల్లి మండలం రంగాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్వాడి భవనాన్ని ప్రారంభించిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్నారుల భవిష్యత్తుకు బలమైన పునాది అంగన్వాడి కేంద్రాలేనని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల పిల్లలకు నాణ్యమైన ప్రాథమిక విద్య,పోషకాహారం మరియు ఆరోగ్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు.అంగన్వాడి భవనాల నిర్మాణంతో చిన్నారులకు సురక్షితమైన,పరిశుభ్రమైన వాతావరణంలో విద్యాభ్యాసం అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు.మహిళలు, గర్భిణీలు,బాలింతలు మరియు చిన్నారుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. గ్రామ అభివృద్ధితో పాటు విద్య, వైద్యం,సంక్షేమ రంగాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆకుతోట కుమార స్వామి, సొసైటీ మాజీ చైర్మన్ పోలినేని లింగారావు, జిల్లా నాయకులు తక్కలపల్లి రాజు, పంచాయతీ రాజ్ అధికారులు, జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి శ్రీమతి మల్లీశ్వరి ఎమ్మార్వో ,ఎంపీడీఓ ప్రజాప్రతినిధులు, అంగన్వాడి సిబ్బంది, గ్రామస్థులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ కళాశాల ఏర్పాటు కోసం ప్రభుత్వానికి సిఫార్సులు చేయాలని, ఐటిడిఏ పీవోకి వినతి పత్రం - రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర




విజేత, వెంకటాపురం, నూగురు : మంగళవారం గోండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో భద్రాచలం కేంద్రంగా ఆదివాసి న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని, ఏటూరు నాగారం ఐటిడిఏ పిఓకు రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయిదొర వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయిదొర మాట్లాడుతూ.. ఐదవ షెడ్యూల్ ప్రాంతంలోని ఏజెన్సీ గ్రామాల్లో ఆదివాసులు చట్టాలు తెలియక గిరిజనేతరులకి బానిసలుగా మారుతున్నారని.1/70 చట్టానికి విరుద్ధంగా అక్రమ వలసలు వస్తూ అమాయకపు ఆదివాసులను మోసాగిస్తూ, ఏజెన్సీ భూములతో రియల్ స్టేట్ వ్యాపారం చేస్తూ ఏజెన్సీ చట్టాలు సైతం తుంగలో తొక్కుతున్నారని అన్నారు. ఇదంతా ఆదివాసి సమాజానికి ఏజెన్సీ చట్టాలపై అవగాహన లేనందునే గిరిజనేతరులు ఆగడాలను అడ్డుకట్ట వెయ్యలేకపోతున్నము అని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీ యువత భవిష్యత్తు కోసం చట్టాలు, జీవోలు పరిరక్షణ కోసం ఏజెన్సీ భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు. యొక్క డిమాండ్ ని, ఆదివాసి సంఘాలు ఆదివాసీ ప్రజాప్రతినిధులు,ఉద్యోగ సంఘాలు స్వాగతించాలని, వారి మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు బోదేబోయిన సురేష్ తదితరులు ఉన్నారు.

## విద్యుత్ షాక్‌తో రెండు మేకల మృతి - రూ. 30 వేల నష్టం





విజేత,వెంకటాపురం (రామప్ప) : వెంకటాపూర్ మండలం లోని పాలంపేట గ్రామంలో విద్యుత్ షాక్‌కు గురై రెండు మేకలు అక్కడికక్కడే మృతి చెందిన విషాద సంఘటన మంగళవారం చోటుచేసుకుంది.బాధిత యజమాని, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన పత్రి సారంగపాణి అనే నిరుపేద రైతు తన జీవనోపాధి కోసం మేకలను పెంచుకుంటున్నాడు. ఎప్పటిలాగే మంగళవారం ఉదయం గ్రామ శివారులోకి మేకలను మేత కోసం తీసుకెళ్లాడు. ఈ క్రమంలో అక్కడ ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పక్కనే గల కరెంట్ స్తంభం ఎర్త్ వైర్‌కు ప్రమాదవశాత్తు విద్యుత్ సరఫరా అయింది.మేకలు ఆ ఎర్త్ వైర్‌ను తాకడంతో తీవ్ర విద్యుత్ ఘాతానికి (షాక్) గురై అక్కడికక్కడే ప్రాణాలు విడిచాయి. ఈ ప్రమాదంలో తనకు సుమారు రూ. 30 వేల వరకు నష్టం వాటిల్లిందని, తన జీవనాధారాన్ని కోల్పోయానని యజమాని సారంగపాణి కన్నీరుమున్నీరయ్యాడు.ప్రమాదం జరిగిన తీరుపై గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని మండిపడ్డారు. అత్యంత నిరుపేద కుటుంబానికి చెందిన సారంగపాణిని ప్రభుత్వం తక్షణమే స్పందించి, నష్టపరిహారం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

విజేత
కరీంనగర్
కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

# కార్యకర్తల విధేయతకు పట్టం

## - చొప్పదండి కాంగ్రెస్‌లో హర్షం

**- రెండోసారి మండల అధ్యక్షుడిగా ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడిగా నిజనపురం చందు**

విజేత, చొప్పదండి : కార్యకర్తల డిమాండ్, విధేయతకు అధిష్టానం పట్టం కట్టిందని చొప్పదండి కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. కార్యకర్తల పట్ల అభిమానం,పార్టీ పట్ల నిబద్ధత,క్రమశిక్షణతో చొప్పదండి మండల కాంగ్రెస్ పార్టీని ముందుకు నడిపిస్తూ, ప్రతి ఒక్క కార్యకర్తను గుండెల్లో పెట్టుకొని చూసుకునే సేవా గుణం,అంకిత భావంతో పార్టీని తారాస్థాయికి చేర్చిన కృషికి మెచ్చి అధిష్ఠానం మరోసారి ఇప్ప శ్రీనివాస్ రెడ్డిని మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా,నిజనపురం చందును పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమించింది. మరో సారి అవకాశం కల్పించిన అధిష్టానానికి,అభిమాన నాయకులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు చొప్పదండి కాంగ్రెస్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు నిజనపురం చందులను మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పేరుమాండ్ల మానస గంగయ్య గౌడ్,కౌన్సిలర్లు, నాయకులు



శాలువాలతో ఘనంగాసత్కరించారు.అనంతరం మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, పార్టీని ఇంకా ఉన్నత స్థానంలో ఉంచుతానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు గుర్రం రాజేందర్ రెడ్డి, పిట్టల వెంకటేష్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునిగల రాజేందర్, డైరెక్టర్లు ఈర్ల స్వామి, పెరుమాండ్ల రవీందర్, చిలుక సంజీవ్, నాయకులు పాల్గొన్నారు.

## చొప్పదండి మున్సిపల్ కార్యాలయంలో సాధారణ సమావేశం

**- పారిశుద్ధ్య నిర్వహణ, నీటి సరఫరాపై సమీక్ష**



విజేత,చొప్పదండి : చొప్పదండి మున్సిపల్ కార్యాలయంలో మంగళ వారం చైర్పర్సన్ వడ్లూరి సరిత, కమిషనర్ నాగరాజు ఆధ్వర్యంలో సాధారణ సమావేశం నిర్వహించారు. పట్టణంలో జరుగుతున్న పారి శుద్ధ్య నిర్వహణపై సమీక్ష చేశారు. నీటి సరఫరా, రోడ్డు వెడల్పు పనులలో భాగంగా రోడ్డు మధ్యలో గల కరెంటు పోల్స్ తొలగించడం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించి ఏకగ్రీవ తీర్మానం చేశారు. పట్టణ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని చైర్ పర్సన్ వడ్లూరి సరిత సూచించారు. రోడ్డు వెడల్పు పనులకు ఆటంకంగా ఉన్న కరెంటు పోల్స్‌ను తక్షణమే తొలగించేలా విద్యుత్ శాఖ అధికారులతో మాట్లా డాలని నిర్ణయించారు. సమావేశంలో వైస్ చైర్ పర్సన్ పెరుమాండ్ల మానస, కౌన్సిలర్లు, మేనేజర్ ప్రశాంత్ కుమార్ పాల్గొన్నారు

## రైతులకు జీలుగ విత్తనాల పంపిణీ



విజేత, చిగురుమామిడి : చిగురుమామిడి మండలంలోని సుందరగిరి రైతు వేదిక లో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ జంగా వెంకట రమణ రెడ్డి,సుందరగిరి గ్రామ సర్పంచ్ జంగ శిరీష ల ఆధ్వర్యంలో పచ్చి రొట్ట విత్తనాలు జీలుగ ను పంపిణి చేశారు. చిగురుమామిడి మండలంలో 330 క్వింటాల్ జీలుగ,50 క్వింటల జనుము విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి పున్నం చందర్ రెడ్డి తెలియచేసారు. భూసారం పెంపునకు జీలుగ పంట చాలా బాగా పని చేస్తుందన్నారు భూమిలోని పోషకాలను మొక్కలకు అందచేస్తుందన్నారు.30 కిలోల బస్తా 2.20 ఎకరాలుకు సరిపోతుంది కావున రైతులు సద్వినియోగం చేసుకోవలన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజు, ఏఈఓ లు అంజలి,అఖిల రైతులు పాల్గొన్నారు

## పది రోజుల వ్యవధిలో మూడోసారి పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు

**- చిగురుమామిడి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయిని వంశీకృష్ణ**



విజేత, చిగురుమామిడి : ఎన్నికలు పూర్తయిన వెంటనే పెట్రోల్,డీజిల్ ధరలను పెంచడం ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రజలపై అదనపు భారం మోపిందని కాంగ్రెస్ నాయకులు బోయిని వంశీకృష్ణ పత్రిక ప్రకటన ద్వారా విమర్శించారు.అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు తగ్గుతున్నప్పటికీ దేశంలో ఇంధన ధరలు పెరగడం కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చేందుకు సామాన్య ప్రజల జేబులు ఖాళీ చేస్తోందని ఆరోపించారు.పెరిగిన ఇంధన ధరల ప్రభావం అన్ని నిత్యావసర వస్తువుల ధరలపై పడుతూ మధ్యతరగతి, పేద ప్రజల జీవనాన్ని మరింత భారంగా మారుతున్నారు. రైతు నుంచి ఆటో డ్రైవర్ వరకు ప్రతి వర్గం ఈ ధరల పెరుగుదలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందన్నారు."అచ్చే దిన్" పేరుతో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ప్రజలకు "భారాల దిన్" చూపిస్తోందని విమర్శించారు. రాహుల్ గాంధీ గారి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తుందని, పెంచిన ఇంధన ధరలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ. ప్రజల ఆవేదనను కేంద్ర ప్రభుత్వం అర్థం చేసుకుని ధరలు తగ్గించే వరకు కాంగ్రెస్ పార్టీ పక్షాన పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

## కమాన్ ప్రాంతంలో సులబ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్



విజేత కరీంనగర్ ప్రతినిధి : కరీంనగర్ కమాన్ ప్రాంతం నుండి ఎల్ఎండి డ్యాం మార్గంలో అలాగే కమాన్ నుండి బస్టాండ్ వెళ్లే ప్రధాన రహదారిలో సులభ కాంప్లెక్స్ లేకపోవడంతో వేలాదిమంది ప్రయాణికులు మహిళలు వృద్ధులు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అత్యవసర పరిస్థితుల్లో మహిళలు చిన్నపిల్లలు వృద్ధులు అసౌకర్యానికి గురవుతున్నారని స్థానికులు తెలిపారు రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో వెంటనే సులబ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## కమలాపూర్ మోడల్ స్కూల్ లో వేసవి శిక్షణ శిబిరం ఘనంగా ముగింపు



విజేత, కరీంనగర్ ప్రతినిధి : కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ లోని కమలాపూర్ లోని పీఎం శ్రీ టీజీ మోడల్ స్కూల్లో ఈనెల 11 నుంచి 25 వరకు 15 రోజులపాటు నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం సోమవారం ఘనంగా ముగిసింది ఈ శిబిరంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల విద్యార్థుల డ్రాయింగ్ క్లాసికల్ డాన్స్ సంగీతం యోగ లైఫ్ స్కిల్స్ డ్రోన్ టెక్నాలజీ వంటి అంశాల్లో నిపుణుల ద్వారా శిక్షణ పొందారు ముగింపు వేడుకల్లో విద్యార్థుల సంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి ప్రతిభ కనబరిచిన వారికి కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్ ఇంచార్జి ప్రిన్సిపాల్ టి వీరేశం బహుమతులు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల లిఫ్టులో ఇరుక్కున్న డిఆర్డిఏ ఏపిడి అధికారి





విజేత కరీంనగర్ ప్రతినిధి : సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాల యాల స ముదాయ ంలో మ ంగ ళ వార ం మిధులకు హాజరైనందుకు వచ్చిన డిఆ ర్డిఏ పిడి అధికారి కూర న ర సింహులు వ యం త స్తుకు వెళ్లేందుకు లిఫ్ట్ ఎక్కువగా సాంకేతిక లోపం వల్ల లిఫ్ట్ మధ్యలోనే ఆగిపోయింది దాదాపు గంటన్నర పాటు లిఫ్ట్ లో ఇరుక్కుపోయిన ఆయన శ్వాస ఆడడం లేదని తోటి ఉద్యోగులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు అనంతరం సాంకేతిక నిపుణులు వచ్చి ఆయనను సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు.

## కరీంనగర్ మహిళపై దాడి

**- ఇద్దరు కానిస్టేబుల్ పై వేటు**




విజేత కరీంనగర్ ప్రతినిధి కరీంనగర్ మున్సిపల్ కాంట్రాక్టు కార్మికురాలిని దొంగతనం ఆరోపణలపై టూటౌన్ పోలీసులు స్టేషన్లో కొట్టడం తీవ్ర సంచలనమైంది బాధితురాలిని బెదిరించి కొట్టలేదని వీడియో రికార్డు చేయించిన నిజం వెలుగులోకి రావడంతో సిపి గౌస్ ఆలం కఠిన చర్యలు చేపట్టారు లైన్ క్రాస్ చేస్తే సహించేది లేదని హెచ్చరిస్తూ విచారణలో తప్పు చేసినట్లు తేలడంతో ఒక కానిస్టేబుల్ను సస్పెండ్ చేయగా మరో మహిళ కానిస్టేబుల్ను బదిలీ చేసినట్లు సమాచారం.

## బంధం కుంట హద్దులపై ఇరిగేషన్ డి.ఈ. విచారణ



విజేత కరీంనగర్ ప్రతినిధి : బోయిన్పల్లి మండలం తడగొండ గ్రామంలోని బంధం కుంట హద్దుల నిర్ధారణ కోసం రైతులు ఉమ్మడి కరీంనగర్ ఇరిగేషన్ డి ఈ కి ఫిర్యాదు చేశారు గతంలో తాసిల్దార్ ఆదేశాల మేరకు సర్వేయర్ వీఆర్ఏ క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదికను ఈ ఈ కార్యాలయానికి పంపారు ఈ ఈ ఆదేశాలతో ఇరిగేషన్ డి ఈ నేడు తడగొండలో బంధం కుంట ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు విచారణ అనంతరం తదుపరి చర్యల కోసం ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని డి ఈ తెలిపారు ఈ సందర్భంగా రైతులు స్థానికులు పాల్గొన్నారు.

## జూన్ నుంచి ఆర్టీసీలో మహాలక్ష్మి స్మార్ట్ కార్డులు




విజేత కరీంనగర్ ప్రతినిధి : కరీంనగర్ ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కోసం ఆధార్ స్థానంలో స్మార్ట్ కార్డులు జారీ చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది జూన్ నుంచి జిల్లాకో మండలం చొప్పున పైలట్ ప్రాజెక్టుగా ఆధార్ ఫోటో వివరాలతో కూడిన చిప్ కార్డులను జారీ చేయనున్నారు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని 11 డిపోల. పరిధిలో నెలకు సగటున 1.43 కోట్ల మంది మహిళ లు ఉచితంగా ప్రయాణిస్తున్నారు భవిష్యత్తులో స్మార్ట్ కార్డు ఉంటేనే ఉచిత ప్రయాణానికి అనుమతిస్తామని అధికారులు తెలిపారు

## జగిత్యాల ఆర్టీసీ డ్రైవర్ అశోక్‌ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

- **లేదంటే ఆర్‌ఎం ఆఫీసును ముట్టడిస్తాం**
- **మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్**



విజేత, చొప్పదండి: రైతులను ఆదుకోండి అని అన్నందుకు బస్ డ్రైవర్ ని సస్పెండ్ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇ కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ మాట్లాడుతూ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఆర్టీసీ డ్రైవర్ అశోక్‌పై వేటు వేయడం సరికాదు డ్రైవర్ అశోక్ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది తిరిగి విధుల్లోకి తీసుకోకపోతే రెండేళ్లు అతని కుటుంబ పోషణ బాధ్యత బీఆర్ఎస్ పార్టీ తీసుకుంటుంది అధికారంలోకి రాగానే టెంపరరీ డ్రైవర్‌గా ఉన్న అశోక్‌ను పర్మినెంట్ డ్రైవర్‌గా నియమిస్తాము జగిత్యాల ఆర్టీసీ డైవర్ అశోక్ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి.లేదంటే ఆర్ ఎం ఆఫీసును ముట్టడిస్తాంమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

విజేత
ఖమ్మం
ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

## వరి వ్యర్థాలను తగలబెట్టవద్దు..
### - ఏవో శ్రీనివాసరావు



విజేత, సత్తుపల్లి : వరి వ్యర్థాలను తగలబెట్టవద్దని వ్యవసాయ అధికారి వై. శ్రీనివాసరావు రైతులకు సూచించారు. మండల పరిధిలోని రామనగరం, గంగారం,నారాయణపురం గ్రామాలలో రైతులు వరి పంట పండించిన తర్వాత వరి కొయ్యలు తగలబెడుతున్నారు అని, గమనించిన ఆయన రైతులకు తగలబెట్టవద్దని సూచనలు సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి వ్యర్థాలను తగలబెట్టడం వలన భూమిలో ఉండే పోషక విలువలు, సూక్ష్మజీవులు,నత్రజని, పొటాషియం,భాస్వరం, భూమి స్వభావం కోల్పోతుంది కాబట్టి, తగలబెట్టవద్దని సూచించారు. అంతేకాకుండా వ్యర్థాలను తగలబెట్టడం వలన వాతావరణ కాలుష్యం ఏర్పడి,శ్వాసకోశ వ్యాధులు, క్యాన్సర్ వచ్చే ప్రమాదాలు ఎక్కువగా ఉందని, రైతులకు మేలు చేసే వానపాముల సైతం మృతి చెందుతా యని,రైతులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## కురుమ కుల సంఘ భవనానికి 5లక్షల నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే



విజేత, చొప్పదండి : చొప్పదండి పట్టణ కురుమ సంఘ భవనం మరమ్మతులకు ఐదు లక్షల రూపాయల ప్రొసిడింగ్ ను చొప్పదండి శాసనసభ్యులు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా.మేడిపల్లి సత్యం కురుమ సంఘం నాయకులకు అందచేశారు, ఈ సందర్భంగా కురుమ సంఘం నాయకులు ఎమ్మెల్యే మేడిపల్లి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్,కాంగ్రెస్ నాయకులు గోస్కుల కొమురెల్లి మాట్లాడుతూకుల సంఘాల బలోపేతానికి కృషి చేస్తూ కురుమ కుల సంఘానికి ఐదు లక్షలనిధులుకేటాయించినందుకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ధన్యవాదాలు తెలియజేస్తున్నాని అన్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ ప్రజాపాలనతోనే అభివృద్ధి సాధ్యమని నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అహర్నిశలు కృషి చేస్తున్నారని కొమురెల్లి అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు పద్మాకర్ రెడ్డి, మున్సిపాలిటీ చైర్ పర్సన్ సరిత శ్రీనివాస్ వైస్ చైర్ పర్సన్ పెరమండ్ల మానస గంగయ్య ఫోరం అధ్యక్షులు సుజిత్ రెడ్డి కౌన్సిలర్లు రాజేందర్ రెడ్డి కనుమల్ల రాజ శేఖర్ వడ్లూరి అనుష శ్యాంసుందర్ కొట్టే సునీత అశోక్, గుంటి మల్లయ్య, పెద్ది బక్కయ్య,గుంటి రాజమల్లు,గోస్కుల పెద్ద కొమురెల్లి, జంగం సత్తయ్యపాల్గొన్నారు.

## ఆఫీస్ బేరర్స్ బదిలీలకు మినహాయింపు ఇవ్వాలి
### - టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు ఊటు యశ్వంత్ జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయికి వినతి పత్రం



విజేత, ఇబ్రహీంపట్నం : ఉద్యోగ బదిలీలలో ఉద్యోగ సంఘాల ఆఫీస్ బేరర్స్ కి మినహాయింపు ఇవ్వాలని జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ కిరణ్మయికి, జిల్లా పంచాయతీ అధికారికి సురేష్ మోహన్, జిల్లా వైద్యా అధికారి స్వర్ణ కుమారి లకు వినతి పత్రం అందజేసిన టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు ఊటు యశ్వంత్ బృందం. ఈ సందర్భంగా యశ్వంత్ మాట్లాడుతూ.. ప్రభుత్వ జీఓ ప్రకారం ఉద్యోగ సంఘాలలో పనిచేసే ఆఫీస్ బేరర్ కి మినహాయింపు వర్తింపచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్ జీవో సంఘం జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ మాధవ్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ వాణి (మహిళా విభాగం), గాయత్రి జాయింట్ సెక్రెటరీ (మహిళా విభాగం ) సభ్యులు ఏ.మహేందర్, గౌస్, భిక్షపతి, శివకుమార్, శ్రీకాంత్, మల్లేశ్, బాషయ్య, వెంకటేష్, వెంకట్ రెడ్డి, మహేష్ గౌడ్, శంకర్, రాజు గౌడ్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ప్రభావిత ప్రాంతాల సమస్యలపై మహాధర్నాకు పిలుపు

- జూన్ 2న కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట భారీ నిరసనలో సింగరేణి ప్రభావిత ప్రజలందరూ పాల్గొనండి
- ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు బలరామ్ నాయక్





విజేత, సత్తుపల్లి : సింగరేణి ప్రభావిత ప్రాంతాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం జూన్ 2 న కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట నిర్వహించనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు, ఎస్టీ సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర కోఆర్డినేటర్ రాజేష్ నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం సత్తుపల్లి పట్టణంలోని ఎన్టీఆర్ నగర్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.సింగరేణి సత్తుపల్లి ఏరియాలోని జేవీఆర్ ఓసీ–1, ఓసీ–2, ఓసీ–3 ఓపెన్‌కాస్ట్ గనుల్లో జరుగుతున్న బాంబ్ బ్లాస్టింగ్‌ల వల్ల పరిసర గ్రామాలు, పట్టణాల్లోని ఇళ్లకు పగుళ్లు ఏర్పడి కూలిపోయే ప్రమాదం నెలకొందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బ్లాస్టింగ్‌ల కారణంగా ఏర్పడుతున్న దుమ్ము, ధూళి కాలుష్యంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. వెంటనే బాంబ్ బ్లాస్టింగ్‌లను నిలిపివేసి యంత్రాల సహాయంతో బొగ్గు తవ్వకాలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.

### స్థానికులకు ఉద్యోగాల్లో అన్యాయం

ఓపెన్‌కాస్ట్ గనులు వస్తే స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆశించినప్పటికీ, ఆ ఆశలు నెరవేరలేదని రాజేష్ నాయక్ విమర్శించారు. ఓసీ, ఓబీ కాంట్రాక్టర్లు ఇతర రాష్ట్రాల కార్మికులను నియమించుకుంటుండగా, సింగరేణి యాజమాన్యం కూడా వారికి మద్దతు ఇస్తోందని ఆరోపించారు. స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### పర్యావరణానికి తీవ్ర నష్టం

ఓపెన్‌కాస్ట్ గనుల బ్లాస్టింగ్‌ల వల్ల ఇళ్లకు పగుళ్లు రావడంతో పాటు దుమ్ము కాలుష్యం పెరిగి ప్రజారోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతోందన్నారు. చెరువులు ఎండిపోవడం, వ్యవసాయ భూములు బీడు భూములుగా మారడం, రైతులు జీవనోపాధి కోల్పోవడం, పశువులకు నీరు, పశుగ్రాసం కొరత ఏర్పడడం వంటి సమస్యలు తీవ్రరూపం దాల్చాయని తెలిపారు. ఓపెన్‌కాస్ట్ గనులను క్రమంగా తగ్గించి భూగర్భ గనులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

### సిఎస్సార్ నిధులతో అభివృద్ధి చేయాలి

సత్తుపల్లి ఏరియాలో బొగ్గు ఉత్పత్తి ప్రధానంగా జేవీఆర్ ఓసీ–1, ఓసీ–2, ఓసీ–3 ఉపరితల గనుల నుంచే జరుగుతున్నందున, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్‌ఆర్) నిధుల ద్వారా ప్రభావిత గ్రామాలు, పట్టణాలను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. మౌలిక వసతులు, విద్య, వైద్యం, తాగునీటి సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు.ఈ సమావేశానికి సింగరేణి ప్రభావిత ప్రాంతాల ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి బానోత్ నందు నాయక్ అధ్యక్షత వహించారు. రాష్ట్ర కార్యదర్శి కృష్ణ నాయక్, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దశరథ నాయక్, భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి కుషా నాయక్, మైనార్టీ నాయకులు సర్దార్, బుడెన్, బీసీ నాయకులు వెంకటేశ్వరరావు, జక్కంపూడి శ్రీను, మేడికొండ రంగ, సిరికొండ శ్రీను, పాండు, నారాయణమ్మ, పరిటాల పద్మావతి, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## రోహిణి ప్రతాపంతో అగ్నిగుండంలా మారిన సత్తుపల్లి

- ఎండ వేడికి అతలాకుతలమౌతోన్న ప్రజలు
- తక్షణ చర్యలు చేపట్టాలని సింగరేణికి ప్రజల విజ్ఞప్తి



విజేత, సత్తుపల్లి : రోహిణి కార్తె ప్రభావంతో సత్తుపల్లి పట్టణం అగ్నిగుండంలా మారింది. గత కొన్ని రోజులుగా ఉష్ణోగ్రతలు అమాంతం పెరగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం నుంచే భానుడు నిప్పులు చెరుగుతుండ టంతో రహదారులు నిర్మానుష్యంగా మారుతున్నాయి. మధ్యాహ్న వేళల్లో బయటకు రావడానికి ప్రజలు భయపడే పరిస్థితి నెలకొంది.సింగరేణి ప్రభావిత ప్రాంతంగా పేరుగాంచిన సత్తుపల్లిలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల నుంచి ప్రజలకు ఉపశమనం కల్పించే చర్యలు మాత్రం కనిపించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్లలో ఫ్యాన్లు, కూలర్లు నడిపినా వేడి తీవ్రత తగ్గకపోవడంతో చిన్నారులు, వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యుత్ వినియోగం పెరగడంతో పాటు ఉక్కపోత వాతావరణం ప్రజలను మరింత ఇబ్బందులకు గురి చేస్తోంది.రోజువారీ కూలీలు, వ్యాపారులు, రోడ్లపై పనిచేసే కార్మికులు ఎండ వేడికి తీవ్రంగా ప్రభావితమవుతున్నారు. తాగునీటి కొరత, వడదెబ్బ భయం కారణంగా ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా మధ్యాహ్న సమయంలో బయట పనులు చేసేవారు ఆరోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.ఇలాంటి పరిస్థితుల్లో సింగరేణి యాజమాన్యం సామాజిక బాధ్యతగా ముందుకొచ్చి ప్రజలకు తాగునీటి కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ప్రారంభించాలని, అవసరమైన చోట్ల నీడ ఏర్పాట్లు చేయాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే వడదెబ్బ నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి అత్యవసర వైద్య సేవలను అందుబాటులో ఉంచాలని విజ్ఞప్తి చేస్తున్నారు.పెరుగుతున్న ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగం, సింగరేణి అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు రక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే రాబోయే రోజుల్లో పరిస్థితులు మరింత దిగజారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## తపస్ మండల శాఖ ఆధ్వర్యంలో ఎస్ ఎస్ సి టాపర్స్ కు ఘనంగా సన్మానం



విజేత,నారాయణపేట జిల్లా / ఊట్కూరు : ఊట్కూర్ మండల కేంద్రము లోని స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ప్రతిభా వంతులైన విద్యార్థులను గుర్తించి వారిని ప్రోత్సహించాలనే లక్ష్యంతో 2026 ఎస్ ఎస్ సి పరీక్షలో మండలంలోని ప్రతి పాఠశాల టాపర్ కు, వారి తల్లిదండ్రులకు మరియు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మాధవి , గ్రామ సర్పంచ్ రేణుక భరత్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతమైన మార్కులు సంపాదించి మండలానికి జిల్లాలోనే మంచి పేరు తీసుకురావడం ఎంతో అభినందనీయమని కొనియాడారు.ఈ సందర్భంగా తపస్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కో కన్వీనర్ గుంపు బాల్ రాజ్, జిల్లా అధ్యక్షుడు నరసింహా , మండల అధ్యక్షుడు కృష్ణ లు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడమే కాకుండా నిరంతరం విద్యార్థులను ప్రోత్సహిస్తూ , వారిలో ప్రతిభాపాటవాలను పెంపొందించడానికి నిరంతరం కృషి చేస్తుందని కొనియాడారు , విద్యార్థులు గొప్ప గొప్ప లక్ష్యాలు పెట్టుకొని క్రమశిక్షణాయుతంగా ఆ లక్ష్యాల సాధనకు నిరంతరం కృషి చేయాలని సూచించారు, విద్యార్థులు భవిష్యత్తులోను బాగా చదివి వారి తల్లిదండ్రులకు, వాళ్ళకు చదువు చెప్పిన గురువులకు , వాళ్ళ గ్రామానికి మంచి పేరును తీసుకురావడానికి నిరంతరం శ్రమించాలని సూచించారు , తదనంతరం విద్యార్థులకు , వారి తల్లిదండ్రులకు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తపస్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్,తపస్ జిల్లా సమన్వయకర్త నర్సింగప్ప, జిల్లా కోశాధికారి కిషోర్ కుమార్, మండల గౌరవ అధ్యక్షులు రాంచంద్రయ్య ,జిల్లా నాయకులు మురళీధర్ , శేషప్ప,వెంకట్రాములు , కిరణ్ ,పారిజాత,వెంకట్ రెడ్డి, రాంచంద్రా రెడ్డి, వెంకటేష్ గణప,మండల నాయకులు , భాస్కర్,బన్నేష్, రమేష్, ధనుంజయ, పృథ్వీ రాజ్, తిరుపతి నాయక్,శిరీష, ప్రతిభ, సుజాత,వసుంధర,కేశవులు,శ్రీనివాస్ , ప్రవీణ్ , నర్సిములు,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విజేత
మెదక్
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

# మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మల రెడ్డి








విజేత, సంగారెడ్డి ప్రతినిధి : మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మల రెడ్డి అన్నారు. సంగారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో మహిళా సంఘాల సభ్యులకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులకు ఇప్పటివరకు రెండు కోట్ల రూపాయల రుణాలను పంపిణీ చేసినట్లు చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో వడ్డీ లేని రుణాలను పంపిణీ చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వడ్డీ లేని రుణాలను పూర్తిగా మహిళా సంఘాల సభ్యులకు అందించినట్లు తెలిపారు. పట్టణంలో 212 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో అనరులకు కేటాయించిందని విమర్శించారు. అధికారులు కూడా అందుబాటులో ఉండేవారు కాదని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని అధికారులు, ప్రజా ప్రతినిధులు నిత్యం ప్రజల మధ్య ఉంటున్నారని తెలిపారు. ఇందిరా శక్తి కింద 119 మందికి రుణాలను మంజూరు చేసినట్లు వివరించారు. చీరలు రెండు రంగుల్లో ప్రభుత్వం పట్టణంలో 29 వేల మంది మహిళా సంఘాల సభ్యులకు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూన వనిత, కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, టిఎంసి విజయభారతి, కౌన్సిలర్లు , మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు

# మైనర్ బాలికల జోలికి వెళ్తే కఠిన చర్యలు

- **పోక్సో చట్టం కింద**
  **జైలు శిక్ష తప్పదు : సీఐ వెంకట్ రెడ్డి**




విజేత, కంగ్టి : మైనర్ బాలికలను వేధించడం, మాయ మాటలు చెప్పి వెంటపడటం, తీసుకెళ్లడం లేదా అలాంటి చర్యలకు సహకరించడం వంటి ఘటనలపై కఠిన చర్యలు తీసుకుంటామని సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ, మైనర్ బాలికల భద్రత విషయంలో పోలీసులు అత్యంత అప్రమత్తంగా ఉన్నారని తెలిపారు. ఎవరైనా బాలికల జోలికి వెళ్లి చట్ట విరుద్ధ చర్యలకు పాల్పడితే పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేసి కఠిన శిక్షలు విధించబడతాయని స్పష్టం చేశారు. పోక్సో చట్టం ప్రకారం నేరం తీవ్రతను బట్టి 14 సంవత్సరాల జైలు శిక్ష నుంచి యావజ్జీవ కారాగార శిక్ష వరకు పడే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికే ఈ ఏడాది సర్కిల్ పరిధిలో మైనర్ బాలికల విషయంలో తప్పుదారి పట్టించిన ఆరుగురిపై పోక్సో కేసులు నమోదు చేసి జైలుకు పంపినట్లు వెల్లడించారు. యువత తాత్కాలిక ఆకర్షణలకు లోనై జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు.తల్లిదండ్రులు కూడా తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సీఐ సూచించారు. ముఖ్యంగా సెల్ ఫోన్ల వినియోగం, సోషల్ మీడియా ద్వారా ఎవరితో మాట్లాడుతున్నారు, ఎలాంటి పరిచయాలు పెంచుకుంటున్నారు అనే విషయాలను గమనించాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తే పిల్లలు తప్పుదోవ పట్టే ప్రమాదం ఉందని హెచ్చరించారు.మైనర్ బాలికల రక్షణ సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్న సీఐ వెంకట్ రెడ్డి, అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై ఎలాంటి ఉపేక్ష ఉండదని ఆయన స్పష్టం చేశారు.

# దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

## : దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య





విజేత, సంగారెడ్డి ప్రతినిధి : పట్టుదలతో ముందుకు సాగితే దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించగలరు : టీజీఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డిదివ్యాంగుల సంక్షేమం, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలంగాణ దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య పేర్కొన్నారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో టీజీఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి,తెలంగాణ దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్యలు దివ్యాంగులకు ఉచిత సహాయ ఉపకరణాలు, స్కూటీలు, బ్యాటరీ వీల్ చైర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 30 మందికి స్కూటీలు, 15 మంది లబ్ధిదారులకు బ్యాటరీ వీల్ చైర్లు ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ముత్తినేని వీరయ్య మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. దివ్యాంగులు స్వయం ఆధారితంగా జీవించేందుకు అవసరమైన సహాయ ఉపకరణాలు, ఉపాధి అవకాశాలు, సంక్షేమ పథకాలు అందుబాటులోకి తీసుకువస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల దివ్యాంగులు కూడా ప్రభుత్వ సేవలు సులభంగా పొందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.టీజీఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, పట్టుదల, మనోధైర్యం ఉంటే జీవితంలో ఏదైనా సాధించవచ్చని అన్నారు. దివ్యాంగులు సవ్యాంగులకు దీటుగా అన్ని రంగాల్లో రాణిస్తూ తమ ప్రత్యేకతను చాటుకుంటున్నారని కొనియాడారు. లక్ష్య సాధనకు కృషి, ఆత్మవిశ్వాసం ఎంతో అవసరమని చెప్పారు.దివ్యాంగులు తమలో ఉన్న ప్రతిభను వెలికితీసుకుని సమాజంలో గౌరవప్రదమైన స్థానం సంపాదించుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్య, ఉపాధి రంగాల్లో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.తాను స్టాఫ్ నర్స్‌గా పనిచేసిన రోజుల్లో లెప్రసీ వార్డులో సేవలు అందించిన అనుభవాలను గుర్తు చేసుకుంటూ, చేసే పనిలో సేవాభావం, నిబద్ధత ఉంటేనే నిజమైన సంతృప్తి లభిస్తుందని పేర్కొన్నారు.జిల్లా అదనపు కలెక్టర్ పాండు మాట్లాడుతూ, దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్, ట్రాన్స్‌జెండర్ల సంక్షేమం కోసం జిల్లా సంక్షేమ శాఖ ప్రత్యేక కృషి చేస్తోందన్నారు. వారికి అత్యుత్తమ సేవలు అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వసంతరావు, షఫీ, నర్సింలు, రాయకోటి నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ పాలకులు 2 గాపదోన్నతి పొందిన కుకునూర్ నరేందర్ రెడ్డి

**- నరేందర్ రెడ్డికి పలువురు అభినందనలు**





విజేత,పాపన్నపేట: వృత్తినే దైవంగా భావించి 38ఏళ్లుగా గ్రంధాలయ పాలకుడిగా సేవలు అందించిన కుకునూర్ నరేందర్ రెడ్డి గ్రంథాలయ పాలకులు 2 గా పదోన్నతి పొందారు. మంగళవారం గ్రంథాలయ పాలకులు 2 లైబ్రరీ అడ్మినిస్ట్రేటర్ గా నరేందర్ రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. సమస్థాన్ పాపన్నపేట కు చెందిన నరేందర్ రెడ్డి మెదక్ జిల్లా కేంద్రంలోని ప్రధాన గ్రంథాలయంలో లైబ్రరీయన్ గా విధులు నిర్వహిస్తున్నారు. వేలాది నిరుపేద నిరుద్యోగులకు విజ్ఞానాన్ని పంచి ఉన్నత ఉద్యోగులుగా తీర్చి దిద్దిన నరేందర్ రెడ్డికి మిత్ర బృందం, గ్రంథాలయ కార్యాలయ సిబ్బంది పలువురు అభినందనలు తెలుపుతూ శాలువాలతో సత్కరించారు.

# ప్రతి ఒక్క పెన్షన్ దారుడు తప్పనిసరిగా ఆధార్ అప్డేషన్ చేసుకోవాలన్న 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత



విజేత, సంగారెడ్డి ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పెంక్షన్ లబ్ధిదారులకు నిర్వహించిన ఆధార్ అప్డేషన్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత రాజు.సదాశివపేట పట్టణంలోని 12 వ వార్డు నందు కాంగ్రెస్ కౌన్సిలర్ పులిమామిడి మమత రాజు ప్రతి ఇంటిలోని చేయూత పెంక్షన్ ద్వారా లబ్ధిపొందుతున్నటువంటి పెన్షన్ దారులకు ఆధార్ కార్డు అప్డేషన్ కార్యక్రమాన్ని పిఎంఆర్ గణేష్ మండపంలో ప్రతేక క్యాంపును విజయవంతంగా నిర్వహించారు. ఆధార్ అప్డేషన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినపులిమామిడి మమతకు వార్డు ప్రజలు ప్రతేకంగా హృదయపూర్వక అభినందనలు తెలియ జేశారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి ఒక్కరికి తమ వంతు సహాయాన్ని అందిస్తూ అంకితభావంతో కార్యక్రమాన్ని పూర్తి చేయడం అభినందనీయమన్నారు . వృద్ధులు, మహిళలు, వికలాంగులు, చేనేత పెన్షనర్లు, దివ్యాంగులు సహాఅందరికీ సులభంగా సేవలు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం గొప్ప విషయం.12వ వార్డు అభివృద్ధి మరియు ప్రజాసేవలో ఎల్లప్పుడూ ముందుండే నాయకత్వాన్ని మమత గారు మరోసారి నిరూపించారు.ప్రజల అవసరాలను గుర్తించి సకాలంలో స్పందిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయం. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో నిర్వహిస్తామన్నారు. ఈ అప్డేషన్ కార్యక్రమం ఈ ఒక్కరోజు కాకుండా జూన్ 2 వరకు ఉంటుందని, అందుబాటులో లేని ప్రజలు కూడా తమ దృష్టికి తీసుకువచ్చినట్లైతే మళ్ళీ వార్డ్ ఆఫీసర్ ను పిలిచి అప్డేట్ చేయిస్తామన్నారు. మన ప్రభుత్వం జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గారు తెలంగాణ ప్రజలకు కొత్త పింఛన్ల పథకాన్ని ప్రారంభిస్తారని, అప్పుడు అర్హులైన ప్రతి ఒక్కరూ కొత్తగా అప్లై చేసుకోవచ్చని ప్రజలకు తెలియజేశారు. సీఎం రేవంత్ రెడ్డి గారు ప్రజలకు ఇచ్చిన మాటలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని ఎవ్వరూ కూడా బాధ పడొద్దని పులిమామిడి మమత అన్నారు. ఈ కార్యక్రమంలో 12 వ వార్డు ఆఫీసర్ బోడగామా రజనీకాంత్, వార్డు ప్రజలు చీలం సురేష్, పద్మమాణిక్యం, పరమదాసు తాలెల్మ రాము, ఫయాజ్, ఫహీం, చోటు, నీలి శ్రీనివాస్, మేకల సంగన్న, సోమ శంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

# విజేత నల్గొండ

**నల్గొండ, సూర్యపేట, యాదాద్రి భువనగిరి**

## మంత్రి కోమటిరెడ్డి కలసిన జైతీరం తండ సర్పంచ్



విజేత, తుర్కపల్లి : తుర్కపల్లి మండలం జైతిరం తండా గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్య సంతోష్ నాయక్ ఈరోజు హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయం, అంబేద్కర్ భవన్‌లో మర్యాదపూర్వకంగా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారిని కలిశారుఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు సమస్యలను మంత్రివర్యుల దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు, సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.అలాగే గ్రామపంచాయతీ పరిధిలోని మామిడికుంట తండాలో గతంలో కాలేశ్వరం ప్రాజెక్టు రీహాబిలిటేషన్‌లో భాగంగా ఇళ్లు కోల్పోయిన కుటుంబాలకు మౌలిక వసతుల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. దీనిపై స్పందించిన మంత్రివర్యులు గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామం సమగ్ర అభివృద్ధి సాధించేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు.

## పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలి



విజేత, తుర్కపల్లి : తుర్కపల్లి మండల కేంద్రంలో పద్మశాలి సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సంఘం అధ్యక్షునిగా పెండెం జ్ఞానేశ్వర్, గౌరవ అధ్యక్షునిగా అంబటి చెన్న కిష్టయ్య, ఉపాధ్యక్షునిగా కళ్యాణం కృష్ణ ప్రధాన కార్యదర్శిగా పెండెం నరసింహులు, జాయింట్ సెక్రెటరీగా పెండం నరేందర్, కోశాధికారిగా సామల నర్సింలు ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా పెండెం రవి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు పెండెం జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ పద్మశాలిలు అందరూ ఐక్యంగా ఉండి సంఘం అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. సంఘం అభివృద్ధికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందజేస్తూ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షుని సంఘం సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెండెం రాములు, పెండెం బలరాం ,పెండెం పాండు, పెండెం శంకర్, పెండెం బాల శంకర్, పెండెం పాండు, గణపురం వనిత్, పద్మశాలి సంఘం సభ్యులు పాల్గొన్నారు

## ఎంకెఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరీక్ష ఫలితాలు ఇంటర్నెట్ లో అందుబాటు



విజేత, దేవరకొండ : మునగాల కొండల్ రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ దేవరకొండలో ఈనెల 25 తేదీన మొదటి సంవత్సరం రెండవ సెమిస్టర్ పరీక్షల ఫలితాలను కళాశాల వెబ్ సైట్ https://gdctg.cgg.gov.in/devarakonda.edu లో విడుదల చేశారు. మొత్తం ఉత్తీర్ణత శాతం: 57.31 ఈ ఫలితాలను డా జి.ఉపేందర్ రెడ్డి మహాత్మా గాంధీ యూనివర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ కళాశాల ప్రిన్సిపాల్ రామావత్ రవి, వైస్ ప్రిన్సిపాల్ జి.కోటయ్య, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ జి.లింగారెడ్డి, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ కె. పృథు ,అకాడమిక్ కోఆర్డినేటర్ సి.లింగమయ్య తదితర కళాశాల సిబ్బంది సమక్షంలో విడుదల చేశారు. సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రామావత్ రవి మాట్లాడుతూ విద్యార్థులు తమ యొక్క ఫలితాలను కళాశాల వెబ్ సైట్ లో అందుబాటులో ఉంచామని అందరూ వెబ్ సైట్ లాగిన్ చేసి తమ యొక్క ఫలితాలను పరిశీలించుకోవాల్సిందిగా పేర్కొన్నారు

# బాలికల భవిష్యత్తు కోసం సమాజం అందరూ కృషి చేయాలి

**- రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి**





విజేత, యాదాద్రి భువనగిరి : బాలికల భవిష్యత్తు కోసం సమాజం అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి అన్నారు. మంగళవారం మహిళా, శిశు, వికలాంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు భాగంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించారు."బాల్య వివాహాల అవగాహన కార్యక్రమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా లో బాల్య వివాహాల నిర్మూలనపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రత్యేక ప్రచార రథాన్ని అదనపు కలెక్టర్ (రెవెన్యూ)వెంకా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూy సమాజంలో బాలికల హక్కులను పరిరక్షించడం, బాల్య వివాహాలను అరికట్టడం మరియు బాలికలకు విద్యను ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలని, ప్రచార రథం ద్వారా గ్రామాలలో, సంస్కృతిక కళా బృందాల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ బాల్య వివాహాలను అరికట్టడంలో భాగస్వాములు కావాలని, అనుమానాస్పద ఘటనలు కనిపిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కి సమాచారం ఇవ్వాలని, సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, జిల్లా సంక్షేమ సంక్షేమ శాఖ అధికారి నరసింహా రావు, జిల్లా వైద్యాధికారి మనోహర్ జిల్లా పౌర సంబంధాల అధికారి అరుంధతి, సివిల్ సప్లై అధికారి రోజా రాణి, సిడిపిఓ శైలజ, జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయ సిబ్బంది, సాంస్కృతిక కళా సారధి బృందం సభ్యులు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్‌తో గుడితండా వాసి మృతి



విజేత, దేవరకొండ : కరెంట్ షాక్‌కు గురై ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మల్లేపల్లి మండలం గుడితండా గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం గుడితండా గ్రామానికి చెందిన నేనావత్ చందు 52, వృత్తి: చేపలు పట్టడం సోమవారం మే 25 సాయంత్రం చేపల వేటకు వెళ్లి ఇంటికి తిరిగి వచ్చాడు.తడిసిన బట్టలను ఇంటి వరండాలో ఉన్న స్టే వైర్ దండెంపై ఆరవేస్తుండగా, గాలిదుమారానికి ఇంటి సర్వీస్ వైర్ సదరు స్టే వైర్‌కు తగిలింది. దీంతో చందు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై స్పృహతప్పి పడిపోయాడు. గమనించిన స్థానికులు వెంటనే అతడిని దేవరకొండ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే చనిపోయినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతుడి కొడుకు నేనావత్ ఆంజనేయులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు

## జూన్ 3న సీఎం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే, కలెక్టర్, సీపీ

- **అంతర్జాతీయ స్థాయిలో కోహెడలో పండ్ల మార్కెట్.**
- **ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.**





విజేత, ఇబ్రహీంపట్నం : అంతర్జాతీయ ప్రమాణాలతో రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం కోహెడలోని సర్వే నెంబర్ 167లో పండ్ల మార్కెట్ ను రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తోందని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు. ఆనాడు కాంగ్రెస్ హయాంలోనే అవుటర్ రింగ్ రోడ్డు నిర్మాణం జరిగిందని, అదే తరహాలో సకల హంగులతో పండ్ల మార్కెట్ నిర్మించనున్నట్లు చెప్పారు. అదేవిధంగా, ఇదే ప్రాంతంలో సమీకృత రిజిస్ట్రేషన్ కార్యాలయం నిర్మించనున్నట్లు చెప్పారు. వచ్చే 3న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పండ్ల మార్కెట్, సమీకృత రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు శంకుస్థాపన జరగనుంది. ఇందుకోసం మార్కెట్ నిర్మించతలపెట్టిన ప్రాంతంలో అధికారయంత్రాంగం ఏర్పాట్లలో తలమునకలైంది. సీఎం పర్యటన, మార్కెట్, రిజిస్ట్రేషన్ కార్యాలయ శంకుస్థాపన ఏర్పాట్లను ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, కలెక్టర్ నారాయణరెడ్డి, మల్కాజ్‌గిరి సీపీ సుమతి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు ఎమ్మెల్యే మల్ రెడ్డి దిశానిర్దేశం చేసి, భద్రత చర్యలపై సీపీతో చర్చించారు. అలాగే, సీఎం పర్యటన, పనుల ప్రారంభోత్సవం గురించి కలెక్టర్ తో చర్చించారు. గడ్డి అన్నారం నుంచి తరలించి, ప్రస్తుతం బాటసింగారంలో కొనసాగుతున్న మార్కెట్ ను ముఖ్యమంత్రి సూచనల మేరకు అంతర్జాతీయ స్థాయిలో నిర్మించేలా నిర్ణయం జరిగిందని చెప్పారు. ఈ మేరకు కోహెడలోని ప్రభుత్వ భూములను గుర్తించి, మార్కెటింగ్ శాఖకు అప్పగించినట్లు చెప్పారు. ఈ మార్కెట్ నిర్మాణం పూర్తైతే అటు పండ్ల విక్రయదారులు, వ్యాపారులు, వినియోగదారుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని చెప్పారు. మధ్యదళారీల బెడద లేకుండా ప్రజలే నేరుగా కొనుగోలు చేసేలా ఏర్పాట్లు జరుగుతాయన్నారు. అదేవిధంగా మరో 4ఎకరాలలో సమీకృత రిజిస్ట్రేషన్ కార్యాలయాల నిర్మాణం జరగనున్నట్లు చెప్పారు. మౌలిక వసతులు, సకల హంగులతో ఈ కార్యాలయాలు రూపుదిద్దుకోనున్నట్లు చెప్పారు. సీఎం పర్యటన ప్రశాంతంగా ముగిసేలా అధికారులు దృష్టి సారించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు.

విజేత
ఆదిలాబాద్
ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్,
కొమురంభీం ఆసిఫాబాద్

## ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియ వెనువెంటనే పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా





విజేత మామడ : జిల్లాలో ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియను వేగవంతంగా,నిరంతరాయంగా పూర్తి చేస్తూ ఉండాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.మంగళవారం లక్ష్మణ చందా మండలంలోని తిరుపల్లి గ్రామంలోని గోదామును కలెక్టర్ సందర్శించి, ట్రాక్టర్ల ద్వారా జరుగుతున్న వరి ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు ఇబ్బందులు పడకుండా ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియను వెంట వెంటనే పూర్తి చేయాలని సూచించారు. గోదాం మొత్తం నిల్వ సామర్థ్యం, ఇప్పటివరకు నిల్వ చేసిన ధాన్యం పరిమాణం, అన్లోడింగ్ కోసం వేచి ఉన్న ట్రాక్టర్ల వివరాలను ఇన్చార్జి నరేష్,సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.అలాగే, ప్రస్తుతం పనిచేస్తున్న హమాలీల సంఖ్యపై ఆరా తీసి, అవసరమైతే మరింత మంది హమాలీలను నియమించి అన్లోడింగ్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. హమాలీలకు అవసరమైన అన్ని వసతులు కల్పించాలని సూచించారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌరసరఫరాల శాఖ అధికారి రాజేందర్, మేనేజర్ సుధాకర్, తహసీల్దార్ సరిత,ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్, బైంసా సబ్ డివిజన్ లో పోలీసుల తనిఖీలు





విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి : మంగళవారం నిర్మల్,జిల్లా బైంసా సబ్ డివిజన్లలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. బైంసా ఏఎస్పీ సాయికిరణ్ ఆధ్వర్యంలో చింతల్ బూరి గ్రామంలో, నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్ నేతృత్వంలో బావాపూర్ (ఆర్) గ్రామంలో పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని 135 ద్విచక్ర వాహనాలు, రెండు కార్లు, ఒక ఆటోను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రజలకు సీసీ కెమెరాల ఏర్పాటు, వాటి ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

**- మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులు గ్రామ స్థానిక సర్పంచ్ తుమ్మల కనకయ్య ముదిరాజ్**

విజేత గజ్వేల్ : ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం అని మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులు గ్రామస్థానిక సర్పంచ్ తుమ్మల కనకయ్య ముదిరాజ్ అన్నారు.సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం శివార్ వెంకటాపూర్ గ్రామంలో మంగళవారం రోజున ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును పంపిణీ చేయడం జరిగింది. శివార్ వెంకటాపూర్ గ్రామానికి చెందిన గుళ్ళపల్లి ముత్తాగౌడ్ కు 24000 రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్క రూపంలో విడుదలైన చెక్కును మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులు గ్రామ స్థానిక సర్పంచ్ తుమ్మల కనకయ్య ముదిరాజ్ బాధితులకు తన తండ్రి గుళ్ళపల్లి బాలయ్య గౌడ్ కు అందజేశారు. ఈ కార్యక్రమం లో బచ్చల సతీష్, దస్తగిరి,రాజు,కుమార్, కనకయ్య,ప్రభాకర్,జి.కనకయ్య స్వాతి,లలిత స్వప్న గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఎర్ర పోచమ్మ గుడి వద్ద నూతన బోర్ మోటర్ ను ప్రారంభించిన - ఇమ్మడి శివ లక్ష్మి - జహంగీర్

విజేత గజ్వేల్ : సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మేజర్ గ్రామానికి చెందిన ఎస్సి లు ఎర్ర పోచమ్మ నూతన గుడిని నిర్మించుకోవడము జరిగినది. గుడి వద్ద బోరు వేపించమని ఇమ్మడిశివలక్ష్మి – జహంగీర్ లను కోరగా వారు నూతన బోర్ ను వేపించడం జరిగినది. మంగళవారం రోజు బోర్ బావిలో బోరు మోటర్ దించడం జరిగినది. బోర్ మోటర్ దింపి మా దాహార్తిని తీర్చిన ఇమ్మడి శివ లక్ష్మి జహంగీర్ లకు మా కుల సంఘం తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఇమ్మడి శివ లక్ష్మి జహంగీర్,కొత్త దయాకర్ రెడ్డి, కొంపెల్లి కరుణాకర్, అమర రాము, తాటిపాముల ఆంజనేయులు, ఎండీ.అజిస్, దండే వెంకటేష్,వడ్డి సాయి కుమార్, ఎస్సీ కుల సంఘ నాయకులు, జగదేవపూర్ పట్టణ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ వార్డు సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## బోనాల జాతరకు రావాలని శివలక్ష్మి జహంగీర్ కు ఆహ్వాన పత్రిక అందజేత

విజేత గజ్వేల్ : జగదేవపూర్ మేజర్ గ్రామంలో ఎస్సీ కులస్తుల ఆధ్వర్యంలో జరిగే శ్రీ బంగారు మైసమ్మ తల్లి,మాతమ్మ, పోచమ్మ తల్లి కల్యాణ మహోత్సవంకు రావాలని జగదేవపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇమ్మడి శివలక్ష్మి జహంగీర్ ని ఎస్సీ కుల పెద్దలు జగదేవపూర్ లోని వారి నివాసం లో వారిని కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు.ఈ కార్యక్రమంలో వారి వెంట ఎస్సీ కులస్తుల కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## బాల్యవివాహం - బతుకు ఆగం!



విజేత మామడ : జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఉపాధి హామీ పనులు జరిగే ప్రదేశాలలో బాల్య వివాహం బతుకు ఆగం అనే అంశంపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ అధికారి వినూత్న బాల్యవివాహాలు చేయరాదని 18 సంవత్సరాల వయసు అమ్మాయిలకు 21 సంవత్సరాల వయసు అబ్బాయిలకు నిండిన తర్వాతనే వివాహం చేయాలని తెలియజేశారు. బాల్య వివాహాలు చేసుకుంటే ముఖ్యంగా చదువు మధ్యలో వస్తుందని బాలికలు సాధికారత సాధించలేరని, అలాగే బాల్య వివాహాలు జరిగే సమస్యలు–నష్టాలు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా కళాజాత బృందం గారు వారి పాటల ద్వారా ప్రజలను అవగాహన పరచడం జరిగింది. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిట్యాల లక్ష్మి రాజరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్, డిసిపిఓ మురళి, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ శ్యామల,రజని, సువర్ణ మిషన్ శక్తి కోఆర్డినేటర్ సవిత కళాజాత బృందం,జెండర్ స్పెషలిస్ట్ మౌనిక ఉపాధి హామీ కూలీలు,ప్రజలు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ఎదుట న్యూ వెల్మల్ గ్రామ రైతుల ఆందోళన



విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి : నిర్మల్ జిల్లా కలెక్టరేట్ ఎదుట సోన్ మండలం న్యూ వెల్మల్ గ్రామ రైతులు మంగళవారం ఆందోళన చేపట్టారు. గత నెల రోజుల క్రితం గ్రామంలో ఎఫ్ఎసీఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. లారీల కొరతతో తూకం వేసిన ధాన్యం కేంద్రంలోనే ఉండిపోయిందని, అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడంలేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈదురుగాలులతో అకాల వర్షం కురుస్తున్న నేపథ్యంలో వెంటనే ధాన్యాన్ని గోదాములకు తరలించాలని రైతులు డిమాండ్ చేశారు. అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ అక్కడికి చేరుకుని రైతులకు నచ్చజెప్పారు.

## చాలీ చాలని వేతనాలతో మేము ఇక పని చేయలేం నిరవధిక సమ్మె



విజేత లక్ష్మణ్ చందా : తెలంగాణ ఐకెపి విఓ ఏ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు మండల విఓ ఏ లు ( విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ ) తమ పలు డిమాండ్ల సాధనకు నిరవధిగా సమ్మె చేపట్టారు. ఈ సమ్మె తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల మే 18 నుండి కొనసాగుతుంది. తమ సమస్యలను త్వరగా పరిష్కరించాలని. వారు డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఐకెపి, సెర్ప్ విఓ ఏ లు నిరావాదిక సమ్మె చేయడంతో మంగళవారం రోజున లక్ష్మణ్ చందా మండలంలో ఎమ్మార్వో ఆఫీస్ ముందర బస్టాండ్ లో బయట ఇచ్చి సమ్మె చేపట్టారు. తమ ప్రధాన డిమాండ్లు. విఓ ఏ ల కు కనీస వేతనం నెలకు 20వేల రూపాయలు చెల్లించాలని. విఓ ఏ ల ను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి. హెచ్ ఆర్ పాలసీని వర్తింపజేయాలని. 10 లక్షల ప్రమాద ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నాగుల ప్రభాకర్. సతీష్. రాజేశ్వర్. నవీన్. కళావతి. రాజమణి.రజిని తదితరులు ఈ సమ్మెలో పాల్గొన్నారూ.

విజేత
నిజామాబాద్
నిజామాబాద్, కామారెడ్డి

# నాలెడ్జ్ పార్క్ జూనియర్ కాలేజీపై చర్యలు తీసుకోవాలి

**- తెలంగాణ స్టూడెంట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జ్వాలా**






విజేత, నిజామాబాద్ ప్రతినిధి : మోసపూరిత ప్రకటనలతో విద్యార్థుల్ని, వారి తల్లిదండ్రులు మోసం చేస్తున్న నాలెడ్జ్ పార్క్ జూనియర్ కాలేజ్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ స్టూడెంట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జ్వాలా అన్నారు. ఈ మేరకు మంగళవారం డీఈఓ ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాలెడ్జ్ పార్క్ జూనియర్ కాలేజ్ యాజమాన్యం వారికి ఆకాష్ బైజూస్ కోచింగ్ సెంటర్ తో సంబంధాలు ఉన్నట్టు రోడ్డుకి ఇరు వైపులా విచ్చల విడిగా ఫ్లెక్సీలను అంటిస్తున్నారన్నారు. కానీ ఆకాష్ బైజూస్ వారిని ఆరా తీయగా వారికి ఎటువంటి సంబందం లేదని తెలిపారు. ఈ విధంగా విద్యార్థులని, వారి తల్లిదండ్రులని మోసం చేస్తున్న యాజమాన్యం పై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. దీనికి సానుకూలంగా స్పందించిన డీఈఓ తక్షణమే ఫ్లెక్సీలు తొలగించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలి

**- విత్తన విక్రయ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ**
**- జిల్లా వ్యవసాయ అధికారి స్వరూపారాణి**



విజేత గజ్వేల్ : సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం గణేశపల్లి గ్రామంలోని విత్తన విక్రయ కేంద్రాలను జిల్లా వ్యవసాయ అధికారి స్వరూపారాణి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా విత్తన నిల్వలు, అమ్మకాల రికార్డులు, రైతుల కు అందిస్తున్న సేవలను పరిశీలించారు.జిల్లా వ్యవసాయ అధికారి డీలర్లకు ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతులకు నాణ్యమైన వరి సన్న రకాల విత్తనాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. ముఖ్యంగా ఈ సీజన్‌లో మొత్తం అమ్మకాలలో కనీసం 50 శాతం వరకు వరి సన్న రకాల విత్తనాల విక్రయం జరగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు సరైన సమాచారం అందిస్తూ ప్రభుత్వ సూచనల మేరకు నాణ్యమైన విత్తనాలను మాత్రమే విక్రయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ములుగు సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ ఎస్.అనిల్ కుమార్,వ్యవసాయ అధికారి రాము,సంబంధిత డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# విదేశీ వాణిజ్యాన్ని అందిపుచ్చుకునేలా రైతులకు తోడ్పాటును అందించాలి

**వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ అధికారులను కోరిన కలెక్టర్ ఇలా త్రిపాఠి**






విజేత, నిజామాబాద్ ప్రతినిధి : వ్యవసాయమే ప్రధాన ఆధారంగా ఉన్న నిజామాబాద్ జిల్లా రైతాంగానికి మరింత ప్రయోజనం కలిగేలా వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ ద్వారా తోడ్పాటును అందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులను కోరారు. జిల్లా రైతాంగం తమ వ్యవసాయ ఉత్పత్తులను దేశ, విదేశాలకు ఎగుమతి చేసేలా వాణిజ్యపరంగా వారికి అనుసంధానం ఏర్పరచాలని అభిలషించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ అధ్యక్షతన మంగళవారం వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ(డీ.జీ.ఎఫ్.టీ), ఎ.పీ.ఈ.డీ.ఎ, జాతీయ పసుపు బోర్డు, నాబార్డు, ఇండియా పోస్ట్ ల సంయుక్త ఆధ్వర్యంలో మెగా ఎగుమతి ప్రోత్సాహక కార్యక్రమం నిర్వహించారు. నూతన ఎగుమతిదారులను ప్రోత్సహించడం, ఎం.ఎస్.ఎం.ఈల భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం, జిల్లాల స్థాయిలో ఎగుమతులను గణనీయంగా పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఈ–కామర్స్ ఎగుమతుల ప్రదర్శన, ట్రేడ్ కనెక్ట్ పోర్టల్, పసుపు, వరి, సోయాబీన్, మొక్కజొన్న, పత్తి తదితర పంటల మార్కెట్ వైవిధ్యీకరణ అంశాలపై డీ.జీ.ఎఫ్.టీ అధికారులు, వ్యవసాయ విశ్వవిద్యాలయ అధ్యాపకులు, శాస్త్రవేత్తలు విచ్చేసి, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. నాణ్యమైన, అధిక దిగుబడులను అందించే పంటల సాగు, సస్య రక్షణ చర్యలు, పంట ఉత్పత్తుల మార్కెటింగ్, విదేశాలకు ఎగుమతులు, ఎరువులు, క్రిమిసంహారక మందుల వాడకం, సాగు నీటి యాజమాన్య పద్ధతులు తదితర అంశాల గురించి వివరిస్తూ, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, నిజామాబాద్ జిల్లా రైతాంగం సేద్యపు రంగంలో ఆధునిక విధానాలు, శాస్త్రీయ పద్ధతులను అవలంభిస్తూ ఆదర్శ రైతులుగా పేరు పొందారని అన్నారు. ముఖ్యంగా ఆర్మూర్ ప్రాంత రైతులు అత్యధిక విస్తీర్ణంలో పసుపు సాగు చేస్తారని, వ్యవసాయ ఉత్పత్తులు, నూతన వంగడాల విషయంలో అంకాపూర్ ప్రాంత రైతులు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా రైతాంగానికి ఆధునిక పద్ధతులలో పంటల సాగుపై అవగాహన కల్పిస్తూ, విదేశీ వాణిజ్యంతో అనుసంధానం కలిగిస్తే ఈ ప్రాంత రైతులకు మరింత ప్రయోజనం చేకూరుతుందని కలెక్టర్ ఆకాంక్షించారు. పురాతన, సంప్రదాయ పద్ధతుల స్థానంలో ఆధునిక సాగు విధానాలను తెలియజేయడం, కూలీల కొరతను అధిగమించేందుకు వీలుగా యంత్రీకరణను వినియోగించడం, మార్కెటింగ్ మెలుకువలు, పసుపు పంట నాణ్యతను పెంపొందించే ప్రాసెసింగ్ విధానాలపై తోడ్పాటును అందించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ సూచించారు. ఈ దిశగా నిజామాబాద్ జిల్లాను ఎగుమతి కేంద్రంగా ప్రకటిస్తూ, పసుపు, వరి రైతులకు అవగాహన పెంపొందించేందుకు వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ మెగా ఎగుమతి ప్రోత్సాహక కార్యక్రమం నిర్వహించడం ఈ ప్రాంత రైతాంగానికి మేలు చేకూరుస్తుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. డీ.జీ.ఎఫ్.టీ ప్రాంతీయ సంచాలకులు ఎస్.ఎ.చవాన్ మాట్లాడుతూ, రైతులు తమ ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేసే స్థాయికి ఎదగాలని అన్నారు. అప్పుడే వారికి గణనీయమైన లాభాలు సమకూరడంతో పాటు విదేశీ మారకద్రవ్యం పెరిగి రూపాయి మారకం బలపడుతుందని, ఇది ఒక రకంగా దేశానికి సేవ చేసినట్లు అవుతుందని సూచించారు. ప్రస్తుతం తెలంగాణ నుండి ఔషధాలు, ఇంజినీరింగ్ విడి భాగాలు ఎక్కువగా విదేశాలకు ఎగుమతి జరుగుతున్నాయని, ఇదే కోవలో పసుపు, వరి, ఇతర వ్యవసాయ ఉత్పత్తులను కూడా అధిక మొత్తంలో ఎగుమతి చేయవచ్చని అన్నారు. ఫారిన్ ట్రేడ్ పాలసీని అనుసరిస్తూ విదేశీ ఎగుమతులకు ప్రభుత్వం తగిన రాయితీలు వర్తింపజేస్తూ, అనేక విధాలుగా ప్రోత్సహిస్తోందని అన్నారు. నేటి పరిస్థితుల్లో ఈ–కామర్స్ ప్రాధాన్యతను గుర్తెరిగి, అవగాహనను పెంపొందించుకోవాలని, తద్వారా తాము ఉంటున్న ప్రాంతం నుండే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తమ ఉత్పత్తుల ఎగుమతులు, వ్యాపార లావాదేవీలు జరపవచ్చని సూచించారు. డీ.జీ.ఎఫ్.టీ ద్వారా జిల్లా రైతాంగానికి తగిన తోడ్పాటు అందేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ పసుపు బోర్డు అధికారులు కేవీఎస్.శైలజ, ప్రత్యూష్, వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్లు విద్య, కే.జనార్ధన్ రెడ్డి, ఎ.పీ.ఈ.డీ.ఎ అధికారి నాయుడు, నాబార్డు డీ.జీ.ఎం ఎస్.ప్రవీణ్ కుమార్, పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ సురేష్ కుమార్, జిల్లా ఉద్యానశాఖ అధికారి శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, రైతులు, ట్రేడర్లు పాల్గొన్నారు.

# బీజేవైఎం రాష్ట్ర కోశాధికారిగా ఆమంద్ విజయ్ కృష్ణ



విజేత, నిజామాబాద్ ప్రతినిధి : బీజేవైఎం తెలంగాణ యువమోర్చా రాష్ట్ర కమిటీని మంగళవారం ప్రకటించారు. ఈ ప్రకటనలో జిల్లా నుంచి సీనియర్ నాయకుడైన ఆమంద్ విజయ్ కృష్ణ ని రాష్ట్ర కోశాధికారిగా నియమించారు. జిల్లా కేంద్రంలో బీజేవైఎం ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహిస్తూ, నిరంతరం పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనే విజయ్ కృష్ణ కి రాష్ట్ర స్థాయి బాధ్యత రావడం పట్ల కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. గత 15 సంవత్సరాలుగా పార్టీకి అంకితభావంతో సేవలు అందిస్తున్న ఆయన, బీజేవైఎం డివిజన్ కార్యదర్శి స్థాయి నుంచి తెలంగాణ బీజేవైఎం రాష్ట్ర కోశాధికారి స్థాయికి ఎదగడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విజయ్ కృష్ణ మాట్లాడుతూ నా పై నమ్మకం ఉంచి, నా నియామకానికి కృషి చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు కి, ఇందూరు పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ కి, జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి కి, శాసనసభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణ కి, పైడి రాకేష్ రెడ్డి కి, పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి కి, రాష్ట్ర కార్యదర్శి గోపిడి స్రవంతి రెడ్డి కి, యువమోర్చ రాష్ట్ర అధ్యక్షులు కుండే గణేష్ కి, బీజేపీ సీనియర్ నాయకులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. భవిష్యత్తులో బీజేవైఎం ఆధ్వర్యంలో మరిన్ని ప్రజా సమస్యలపై పోరాటాలు కొనసాగిస్తానని ఆయన తెలిపారు.

# తలంబ్రాల పంపిణిలో రామకోటి రామరాజు కృషి అమోఘం - ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి

**రామయ్య తలంబ్రాలు అందుకున్న ఎమ్మెల్సీ దంపతులు**



విజేత గజ్వేల్ : భద్రాచల రామయ్య ముత్యాల తలంబ్రాలు కల్యాణ వస్త్రాలను మంగళవారం నాడు ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి రమాదేవి దంపతులకు అందజేసి తెలియజేసి శ్రీరామ కోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భద్రాచల రామయ్య కళ్యానానికి ఈ దంపతులిద్దరు గోటితో వడ్లు ఓలిచి అందించి రామభక్తిని చాటుకున్నార న్నార ని తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ కు చెందిన అపర రామభక్తుడు రామకోటి రామరాజు గత 30 సంవత్సరాలనుండి చేస్తున్న అధ్యాత్మిక సేవలు అమోఘం అని కొనియాడారు. రామయ్య కళ్యానానికి 300కిలోల గోటి తలంబ్రాలు అందించి కల్యాణంతరం తిరిగి 100కిలోల ముత్యాల తలంబ్రాలు తీసుకొచ్చి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కోటి తలంబ్రాల దీక్షలో పాల్గొన్న లక్షల మంది భక్తులకు అందించడం అభినందనీయం అన్నారు. మేము కూడా భద్రాచల రామయ్య కళ్యానానికి గోటి తలంబ్రాలు అందించి ఈరోజు ముత్యాల తలంబ్రాలు రామకోటి రామరాజు ద్వారా ఆదుకోవడం మా అదృష్టం అన్నారు.

# పేటలో పోలేరమ్మ తిరుణాల వైభవం

- ఘనంగా మహా అన్నదానం
- బొందులపాలెంలో భక్తిశ్రద్ధలతో పోలేరమ్మ వేడుకలు







విజేత చిలకలూరిపేట : చిలకలూరిపేట పట్టణంలోని 25వ వార్డు బొందులపాలెంలో పోలేరమ్మ తిరుణాల వేడుకలు అత్యంత వైభవంగా జరిగావు. ఈ పవిత్ర పండగను పురస్కరించుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తుల కోసం భారీగా మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ తిరుణాల మహోత్సవంలో పాల్గొనేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు.

### ముఖ్య అతిథిగా జనసేన యువ నాయకులు 'మండలనేని చరణ్ తేజ'

ఈ మహా అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ నియోజకవర్గ యువ నాయకులు,ప్రదాత మండలనేని చరణ్ తేజ విచ్చేశారు. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు విచ్చేసిన ఆయన, తన చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. పేదలకు, భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించడం జరిగింది.

### 'మండలనేని'కి ఆలయ కమిటీ ఘన సత్కారం

ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మండలనేని చరణ్ తేజ కు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. ఆయన పేరున అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ప్రదాత , యువ నాయకుడిగా నిరంతరం ముందుంటున్న మండలనేని ని ఆలయ కమిటీ సభ్యులు దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి, అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజా రమేష్ , పట్టణ అధ్యక్షులు మునీర్ హాసన్, వీర మహిళ పొనుగు పార్టీ పరమేశ్వరి, జన సైనికులు, వీర మహిళలు,వార్డు ప్రముఖులు, జనసేన పార్టీ కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అప్పుడు కొట్టించారు -ఇప్పుడు కట్టిస్తున్నారు



విజేత గోపాలపట్నం : అపుడు అక్రమ నిర్మాణం కొట్టించారు, మరి ఇపుడు కట్టిస్తున్నారు,కారణం చెప్పక్కర్లేదు,తీసుకున్న అనుమతులు వేరు,బిల్డింగ్ కడుతున్న పద్దతివేరు, జోన్ 8 పరిది గొల్ల నారాయణ పురంలొ ఓ నిర్మాణం విషయంలో ఇదె జరుగుతుంది,ఈ నిర్మాణం లొ పలు లోపాలు ఉన్నాయని తెలుస్తోంది,ప్లానుకు విరుద్ధంగా నిర్మాణం, అనుమతులు లేని ప్లాట్ ల నిర్మాణం జరుగుతున్నా సంబంధిత అధికారులు ప ట్టించుకోక వ డ ం, గ త ంలొ అక్రమం అంటూ కొట్టిన నిర్మాణం ఈ రోజు యధాలాపంగా నిర్మాణం కొనసాగుతున్న వైనం చూస్తుంటే పలు అనుమానాలకు తావిస్తోంది,ఇదె నిర్మాణం పై టిపిఓ గోపన్నను వివరణ అడిగితే ఆ బిల్డింగ్ కొరకు మాకు తెలియదంటూ సమాధానం చెబుతూ ఆ ప్రాంతం బిల్డింగ్ ఇన్స్పెక్టర్ ను అడగండి అంటూ ఉచిత సలహా ఇస్తున్నారు, ప్రభుత్వ అధికారులయి ఉండి మాకు సంబంధం లేదు అంటూ తమకన్నా దిగువ స్థాయి ఉద్యోగిని అడగండి అంటున్నారు, అంటె మరి వీరు విదులేంటి ఏసి రూమ్ లొ కూర్చుని ఫోన్ లలొ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో అక్రమ నిర్మాణాలు పరిశీలించకుండా పరోక్షంగా దిగువ స్థాయి సిబ్బంది ద్వారా అక్రమార్కులకు కొమ్ము కాయటమేనా అని పలువురు అభిప్రాయపడుతున్నారు, ఇప్పటికైనా ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి కొడుతున్న ఇటువంటి అధికారులపై కలెక్టర్ ధృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# కాతేరు వద్ద అక్రమ డ్రెడ్జింగ్.. రెండు బోట్లు సీజ్

### - జిల్లా గనులు మరియు భూగర్భ అధికారి డి. ఫణిభూషణ్ రెడ్డి



విజేత, రాజమండ్రి ప్రతినిధి : కాతేరు సమీపంలో రెండు డ్రెడ్జింగ్ పడవలను అధికారులు సీజ్ చేశారు. గనులు మరియు భూగర్భ శాఖ, రెవెన్యూ శాఖ, నీటిపారుదల శాఖ అధికారుల సంయుక్త బృందం మంగళవారం నిర్వహించిన తనిఖీలలో కాతేరు సమీపంలో అక్రమంగా నిలిపి ఉంచిన రెండు డ్రెడ్జింగ్ పడవలను సీజ్ చేసినట్లు జిల్లా గనులు మరియు భూగర్భ అధికారి డి. ఫణి భూషణ్ రెడ్డి తెలిపారు.గమ్మన్ బ్రిడ్జి నుండి అప్స్ట్రీమ్ వైపున సుమారు 1.5 కిలోమీటర్ల దూరంలో, చైనేజ్ కి.మీ 15.00 వద్ద గండిపోసమ్మ దేవాలయం సమీపంలో రెండు డ్రెడ్జింగ్ బోట్లు గుర్తించినట్లు తెలిపారు. వాటిలో ఒక బోటు "దుర్గా వారాహి"గా గుర్తించబడింది అన్నారు.విచారణలో ఆ పడవల యజమాని పశ్చిమ గోదావరి జిల్లా తణుకు మండలం వెల్పూరు గ్రామానికి చెందిన కర్రి వెంకట రత్నం అని, బోట్ల నిర్వహణ బాధ్యతలు పి. గన్నవరం నివాసి కె. గంగాజలం నిర్వహిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. నూతన ఇసుక విధానం-2024 నిబంధనలకు విరుద్ధంగా డ్రెడ్జింగ్ బోట్లు నిలిపి ఉంచినందున రెండు పడవలను సీజ్ చేసినట్లు తెలిపారు.పర్యావరణ మార్గదర్శకాలు, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ఇసుక తవ్వకాల కోసం డ్రెడ్జింగ్ బోట్ల వినియోగం నిబంధనల ఉల్లంఘన కిందికి వస్తుందని పేర్కొన్నారు. సీజ్ చేసిన పడవలను తదుపరి చర్యల నిమిత్తం నీటిపారుదల శాఖ అధికారులకు అప్పగించినట్లు తెలిపారు. అలాగే బ్రిడ్జిలకు ఇరువైపులా 500 మీటర్ల పరిధిలో ఎటువంటి ఇసుక తవ్వకాలు నిర్వహించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తనిఖీలలో జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ కార్యాలయ సాంకేతిక సిబ్బంది జి. విఘ్నేశ్వరుడు (అసిస్టెంట్ జియోలాజిస్ట్), పి.ఎన్.వి.ఎల్. శైలజ (టెక్నికల్ అసిస్టెంట్), కే. మనీషా (టెక్నికల్ అసిస్టెంట్), రెవెన్యూ శాఖకు చెందిన ఎం. లక్ష్మణరావు (గ్రామ రెవెన్యూ అధికారి), అలాగే ఇరిగేషన్ శాఖ ఐసీ అసిస్టెంట్ పాల్గొన్నారు.

# ప్రజలు సుఖ సంతోషాలతో ఉండేందుకు అమ్మవారులకు పసుపు కుంకుమ సమర్పణ



విజేత మెంటాడ : మండలంలోని జి.టి.పేట గ్రామంలో మంగళవారం గ్రామ పంచాయతీ పెద్దల నిర్ణయం మేరకు గ్రామంలోని అమ్మవారులకు ప్రత్యేక పూజలు నిర్వహించి పసుపు కుంకుమ సమర్పించారు. అమ్మవార్లను కొలిచేందుకు గ్రామ ప్రజలు మహిళలు, యువకులు, పెద్దలు అందరూ కలిసి డప్పు వాయిద్యాల మధ్య భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ క్రమంలోగ్రామమంతా పండుగ వాతావరణం నెలకొనగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవారికి పసుపు కుంకుమ సమర్పించడం ద్వారా గ్రామ ప్రజలకు ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుఖసంతోషాలు కలుగుతాయని గ్రామ పెద్దలు నమ్మకం. అలాగే రైతులకు పాడి, పంటలు బాగా పండటంతో పాటు పంటలకు అనుకూలంగా సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, రైతులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్‌తో మండలనేని చరణ్ తేజ భేటీ

విజేత చిలకలూరిపేట : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రస్తుతం రాజమండ్రి పర్యటనలో ఉన్నారు. ఈ సందర్భంగా చిలకలూరిపేట నియోజకవర్గానికి చెందిన చురుకైన యువ నాయకులు ప్రదాత మండలనేని చరణ్ తేజ ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. నియోజకవర్గంలో పార్టీ కోసం శ్రమిస్తున్న యువతరం గొంతుకగా మారిన చరణ్, ప్రస్తుత రాజకీయ ముఖచిత్రాన్ని పవన్ కళ్యాణ్ కి వివరించారు.

### చిలకలూరిపేట ప్రస్తుత రాజకీయ పరిస్థితిపై చర్చ

ఈ భేటీలో ప్రధానంగా చిలకలూరిపేట నియోజకవర్గంలోని తాజా రాజకీయ పరిణామాలు చర్చకు వచ్చాయి. స్థానిక ప్రజా సమస్యలు, కూటమి ప్రభుత్వం ద్వారా అందుతున్న పథకాలు, క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి వస్తున్న స్పందనను చరణ్ తేజ డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గంలో ప్రజల ఆలోచన విధానం ఎలా ఉంది, రాబోయే రోజుల్లో ఎలాంటి వ్యూహాలతో ముందుకు వెళ్లాలనే అంశాలపై పవన్ కళ్యాణ్ దిశా నిర్దేశం చేశారు.

### నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతం

చిలకలూరిపేటలో జనసేన పార్టీని మరింత పటిష్టం చేసేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఈ సమావేశంలో ప్రత్యేకంగా చర్చించారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, ముఖ్యంగా యువతను, మహిళలను పార్టీలో భాగస్వాములను చేయాలని పవన్ కళ్యాణ్ సూచించారు. క్షేత్రస్థాయిలో పార్టీ క్యాడర్‌ను సమన్వయం చేసుకుంటూ, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ నమ్మకాన్ని గెలుచుకోవాలని పిలుపునిచ్చారు.

### చిలకలూరిపేట నియోజకవర్గం మొత్తం 'జనసేన' మయం

చిలకలూరిపేట నియోజకవర్గంలో జనసేన పార్టీకి ఉన్న ఆదరణను, జనాభిమానాన్ని మరింత పెంచి, నియోజకవర్గం మొత్తాన్ని జనసేనమయం చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు మండలనేని చరణ్ తెలిపారు. పవన్ కళ్యాణ్ గారి నాయకత్వంపై, ఆయన ఆశయాలపై నియోజకవర్గ ప్రజల్లో విపరీతమైన క్రేజ్ ఉందని, దాన్ని మరింత వ్యవస్థీకృతంగా ముందుకు తీసుకెళ్తామని ఆయన స్పష్టం చేశారు. అధినేత నమ్మకాన్ని వమ్ము చేయకుండా నియోజకవర్గంలో జనసేన జెండాను ఎగురవేసేందుకు శ్రమిస్తామని చరణ్ తేజ పేర్కొన్నారు.

### యువ నాయకత్వానికి పవన్ కళ్యాణ్ అభినందనలు

పార్టీ బలోపేతం కోసం క్షేత్రస్థాయిలో మండలనేని చరణ్ తేజ చేస్తున్న కృషిని, ఆయన ఉత్సాహాన్ని పవన్ కళ్యాణ్ గారు అభినందించారు. భవిష్యత్తులో చిలకలూరిపేట రాజకీయాల్లో యువత పాత్ర కీలకమని, నిరంతరం ప్రజా పక్షాన నిలబడాలని చరణ్ తేజ కు ధైర్యం చెప్పారు .



## ట్రంప్ కు భయపడే పెట్రోల్ డీజిల్ ధరలు పెంపు..

### - సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నిరసన..




విజేత, జంగారెడ్డిగూడెం ప్రతినిధి: కేంద్ర ప్రభుత్వం ట్రంప్ కుభయపడినందువలననే పెట్రోల్ డీజిల్ ధరలు పెరుగుతున్నాయని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యులు కెవి రమణ విమ ర్శించారు. పెంచిన పెట్రోల్ డీజిల్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మార్కెట్ యార్డ్ లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యులు కేవీ రమణ మాట్లాడుతూ యుద్ధం పేరుతో పెట్రోలియం ముత్పత్తుల ధరలు పెంచడం భారత ప్రజలను నిలువునా దోచుకోవడానికి అని అన్నారు.ఈ పరిణామాల వలన దేశంలో హార్దిక మాంద్యం ముప్పు తీసుకురావడం కోసం కేంద్రం అమెరికా బెదిరింపులకు భయపడి రేట్లు పెంచుతున్నారని రమణ విమర్శించారు. అంతర్జాతీయ మార్కెట్ కంటే 30 శాతం తక్కువగా ఇస్తున్న రష్యా పెట్రోల్ డీజిల్ గ్యాస్ లను కాదని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత ప్రధానమంత్రి మోడీని బెదిరిస్తే ప్రధానమంత్రి రష్యా నుండి దిగుమతయ్యే ఉత్పత్తులను నిలిపివేశారని అమెరికాతో వాణిజ్య వ్యవసాయ ఒప్పందం చేసుకోవాలని నిర్ణయమైందని దాని ప్రకారం అమెరికా నుంచి పెట్రోలియం ఉత్పత్తుల దిగుమతి చేసుకోవడం వల్ల భారీ స్థాయిలో రేట్లు పెంచుతున్నారని, అయితే యుద్ధం కారణం చెప్తున్నారని అదంతా అవాస్తవమని ఆయన పేర్కొన్నారు. 1914లో ఒక బ్యారాల్ ముడిచమురు140 డాలర్లకు దిగుమతి చేసుకొని 76 రూపాయలు లీటర్ పెట్రోల్ కి అమ్మారని నేడు 100 డాలర్లకి వస్తున్నా 118 రూపాయలకు పెట్రోల్ అమ్ముతూ భారత ప్రజలను మెజార్టీ హిందూ ప్రజలను దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. పెట్రోలియం ఉత్పత్తుల చార్జీలు పెరగడం వల్ల రవాణాచార్జీలు వస్తువులు ఉత్పత్తి చేసే చార్జీలు పెరిగి నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగే ప్రమాదం ఉందని ఇది భారత పేద మధ్యతరగతి ప్రజలపై రానున్న రోజుల్లో పెనుబారం కానున్నదని విమర్శించారు.మరోపక్క ఆటో టాక్సీ మోటార్ కార్మికులు ఇప్పటికే ఉచిత బస్సులు వలన బేరాలు లేక తెచ్చిన అప్పులకు ఫైనాన్స్ కట్టుకోలేక చాలా దీనావస్థలో ఉంటే పుండు మీద రోకలి పడ్డట్టుగా ఈ చార్జీల పెంపు వలన మరింత పేదరికంలోకి తోయబడుతున్నారని ముమ్మాటికి కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వల్లనే ఈ చార్జీలు పెరుగుతున్నాయని ఈ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశభక్తి యుత పోరాటాలకు యువత కార్మిక వర్గం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గంపల వెంకటేష్, పోడిదోలు దుర్గారావు,ఎడ్లపల్లి ఏసు,కొత్తూరు నాగయ్య పాల్గొన్నారు.

## స్కూల్,కాలేజీ బస్సు యజమాలతో సమీక్ష..






విజేత, ఏలూరు ప్రతినిధి: విద్యాసంస్థల ప్రారంభం నేప థ్యంలో విద్యార్థుల సురక్షిత ప్రయాణమే ధ్యేయంగా జిల్లా ఎస్పీ కే ప్రతాప్ శివ కిషోర్, ఆర్టిఏ అధికారులు, స్కూల్, కాలేజీ బస్సుల యాజమాన్యాలతో జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మంగళవారం అవగాహన సదస్సు ను నిర్వహించారు.ఈ సదస్సులో జిల్లా రవాణా అధికారి ఎస్.కె. కరీం, ఏఆర్ అదనపు ఎస్పీ జి. మునిరాజా మరియు ఆర్టీఏ పోలీస్ శాఖల ఉన్నతాధికారులు పాల్గొని విద్యాసంస్థల యాజమాన్యాలకు, డ్రైవర్లకు కీలక దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ స్కూల్ బస్సు ప్రమాదానికి గురైతే చిన్నారుల బంగారు భవిష్యత్తు, వారి కుటుంబాలు నాశనమవుతాయి. విద్యార్థులను సురక్షితంగా ఇళ్లకు చేర్చాల్సిన బాధ్యత యాజమాన్యాలు, డ్రైవర్లపై ఉంది. డ్రైవర్లు మంచి తర్ఫీదు పొంది ఉండాలి, వారికి ఎలాంటి చెడు అలవాట్లు (మద్యం, ధూమపానం) ఉండకూడదు అని పేర్కొన్నారు. ప్రతి స్కూల్ బస్సులో విధిగా డ్యాష్ బోర్డు కెమెరాలను ఏర్పాటు చేయాలి. వీటి ద్వారా బస్సు లోపల విద్యార్థుల ప్రవర్తనను గమనించవచ్చు. ఈ కెమెరాల సమా చారాన్ని పోలీస్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేసి నిరంతరం పర్యవేక్షిస్తాం అని తెలిపారు. ప్రమాదాలు లేదా అవాంఛనీయ సంఘట నలు జరిగితే దర్యాప్తు కు ఇవి కీలక ఆధారా లుగా మారుతాయి అన్నారు. విద్యాసంస్థల్లో డ్రైవర్లు, సిబ్బందిని ఉద్యోగాల్లోకి తీసుకునే ముందు వారి గత నేర చరిత్రను తనిఖీ చేయడానికి పోలీస్ శాఖ తరపున ఉచితంగా వెరిఫికేషన్ చేసి ఇస్తామని ఎస్పీ తెలిపారు. యాజమాన్యాలు సొంతంగా బ్రీత్ అనలైజర్లను కొనుగోలు చేసి, ప్రతిరోజు ఉదయం డ్రైవర్లను తనిఖీ చేయాలని, ఎవరైనా మద్యానికి బానిసలైతే పోలీస్ శాఖ తరపున డీ-అడిక్షన్ సెంటర్ ద్వారా ఉచిత వైద్య సదుపాయం అందిస్తాం అన్నారు. ప్రతి స్కూల్ బస్సు ముందు, వెనుక భాగాలలో క్యూఆర్ కోడ్ కలిగిన పోస్టర్లను తప్పనిసరిగా అతికించాలి అని తెలిపారు. ఏలూరు, జంగారెడ్డిగూడెం, నూజివీడు ప్రాంతాలలో స్కూల్ బస్సులు, వ్యాన్ల వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతున్నట్లు గమనించాం. బస్సులను రోడ్లపై కాకుండా నిర్ణీత ప్రదేశాలలో మాత్రమే నిలపాలి అని ఎస్పీ సూచించారు. జిల్లా రవాణా అధికారి ఎస్.కె. కరీం మాట్లాడుతూ ప్రతి స్కూల్ బస్సుకు సంవత్సరానికి ఒకసారి విధిగా ఫిట్‌నెస్ సర్టిఫికేట్ నవీకరించుకోవాలి అని, నిబంధనలు పాటించి నప్పుడే యాజమాన్యా లపై తల్లిదండ్రులకు నమ్మకం కలుగుతుంది అన్నారు. కార్యక్రమంలో ఆర్టీఓ ఎస్.బి. శేఖర్, హెచ్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రమేష్ బాబు, ఏఎంవీఐ ఎస్. జగదీష్ బాబు,ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణరావు,డీటీఆర్‌బీ ఎస్ఐ కె రాంబాబు,మధు,మరియు జిల్లాలోని వివిధ స్కూల్, కాలేజీల ప్రతినిధులు, ప్రిన్సిపాల్స్, రవాణా ఇన్‌ఛార్జ్‌లు పాల్గొన్నారు.

## శ్రీ మద్దిక్షేత్రంలో పోటెత్తిన భక్తులు..





విజేత, జంగారెడ్డిగూడెం ప్రతినిధి : ఏలూరుజిల్లా, జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం గ్రామంలో తెల్ల మద్దిచెట్టు క్రింద స్వయంభువులై వెలిసిన శ్రీ మద్ది ఆంజనేయస్వామి వారి దేవస్థానంలో మంగళవారం సందర్భంగా భక్తులు పోటెత్తారు. స్వామివారికి ప్రీతికరమైన రోజు కావడంతో దేవస్థానం చుట్టుపక్కల ప్రాంతాల నుంచే కాకుండా సుదూర ప్రాంతాల నుంచి సైతం భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. అధిక సంఖ్యలో విచ్చేసి భక్తులు శ్రీ స్వామి వారి ఆలయం చుట్టూ 108 ప్రదక్షణలు చేసి, మొక్కుబడులు తీర్చుకుని, శ్రీ స్వామి వారికి అత్యంత ప్రీతీకరమైన తమలపాకులు (నాగవల్లీ దళములు)తో అష్టోత్తరం పూజలను, అన్న ప్రాసనలు, వాహనం పూజలను ఆలయ అర్చకులచే నిర్వహించుకున్నారు. శ్రీ స్వామి వారి దర్శనార్థం మద్యాహ్నం మూడు గంటల వరకు విచ్చేసిన సుమారు 2504 భక్తులకు శ్రీ స్వామి వారి నిత్యాన్నదాన సత్రంలో అన్న ప్రసాద వితరణ చేశారు. అదేవిధంగా మద్యాహ్నం నాలుగు గంటల వరకు స్వామి వారి దేవస్థానానికి వివిధ సేవల రూపేనా 3,11,511 రూపాయల ఆదాయం లభించింది. శ్రీ స్వామి వారి దర్శనార్ధమై విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలక్కుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారిణి ఆర్ వి చందన తెలిపారు. కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది,అర్చక స్వాములు పాల్గొన్నారు.

## జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం..

### - గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

- గంజాయి ముఠా గుట్టు రట్టు
- 12 మంది గంజాయి విక్రయదారులు, వినియోగదారులు అరెస్ట్..
- 2.5 కేజీల గంజాయి,2 వేల నగదు, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం..





విజేత, గుంటూరు ప్రతినిధి : గుంటూరు జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యంగా అనుమానిత వ్యక్తులు, ప్రదేశాల్లో విస్తృత తనిఖీలు, అనుమానిత వ్యక్తులకు విస్తృత పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఇప్పటివరకు తెనాలి సబ్ డివిషన్లోని పలు పోలీస్ స్టేషన్లు, తాడేపల్లి, పెదకాకాని, దుగ్గిరాల పోలీస్ స్టేషన్ల పరిధిలో మాదక ద్రవ్యాల గుర్తింపు కిట్లతో 300 పరీక్షలు నిర్వహించగా, వీటిలో 31 పరీక్షల ఫలితాలు పాజిటివ్(మాదక ద్రవ్యాలు తీసుకున్నట్లు) రాగా, 269పరీక్షల ఫలితాలు నెగెటివ్(మాదక ద్రవ్యాలు తీసుకోనట్లు) వచ్చాయని ఎస్పీ తెలిపారు. ఒక్కసారి గంజాయి సేవించినా గంజాయి కిట్ల పరీక్షల్లో పాజిటివ్ ఫలితం వస్తుందని, ఆ విధంగా ఫలితం వచ్చిన వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ఈ నేపథ్యంలో దుగ్గిరాల పోలీస్ స్టేషన్ పరిధిలో గత రెండు వారాల క్రితం "మాదక ద్రవ్యాల గుర్తింపు కిట్ల"తో నిర్వహించిన పరీక్షలలో ఈ కేసులో గంజాయి వినియోగదారులుగా ఉన్న నాగేంద్ర మరియు కోటేశ్వరరావు లకు పాజిటివ్(మాదక ద్రవ్యాలు తీసుకుంటున్నారు) ఫలితం రాగా వారిని అదుపుకి తీసుకుని, వారిని విచారించగా వారి సమాచారం మేరకు మంగళగిరి రూరల్ సీఐ ఏవి బ్రహ్మం ఆధ్వర్యంలో దుగ్గిరాల ఎస్సై వెంకట రవి , తన పోలీస్ సిబ్బందితో విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించి,పట్టుబడిన ఇద్దరు నిందితులు సేవించడానికి గంజాయి సరఫరా చేసే వారిని గుర్తించి, వారిని కూడా అదుపులోకి తీసుకుని, విచారించగా మొత్తం 12 మంది ఈ గంజాయి కార్యకలాపాల్లో పాల్గొంటున్నారు అనే విషయం వెల్లడైంది.వీరిలో ఐదుగురు గంజాయి సేవించడం, విక్రయించడం, సరఫరా చేయడం వంటి కార్యకలాపాల్లో, మిగిలిన ఏడుగురు గంజాయి వినియోగించడం వంటి కార్యక్రమంలో పాల్గొంటున్నారని గుర్తించి, వీరందరి మీద దుగ్గిరాల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు ఎస్పీ తెలిపారు.ఈ తనిఖీల్లో భాగంగా అందిన విశ్వసనీయ సమాచారం మేరకు 12 మంది నిందితులను దుగ్గిరాల గ్రామంలోని లోకుల వద్ద అరెస్ట్ చేశామన్నారు.జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అనుమానితుల గృహాలలో ఎక్కడికక్కడ కార్డాన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నామని ఎస్పీ తెలిపారు. మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్థాల గురించి యువతకు, ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం "సంకల్పం – మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం" అనే కార్యక్రమం ద్వారా విస్తృత స్థాయిలో స్కూళ్లు, కాలేజీలు, యూనివర్సిటీల్లో నిర్వహిస్తున్నామన్నారు. అదే విధంగా మాదక ద్రవ్యాలను క్షేత్ర స్థాయిలో గుర్తించడం కోసం నూతనంగా వచ్చిన "మాదక ద్రవ్యాల గుర్తింపు కిట్లుతో అనుమానితులకు విస్తృత స్థాయిలో పరీక్షలు నిర్వహించి, వచ్చిన ఫలితాలను బట్టి వారికి తగిన కౌన్సెలింగ్ నిర్వహించడం లేదా వారిపై కేసులు నమోదు చేసి, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం వంటి పలు చర్యలు చేపడుతున్నామని ఎస్పీ తెలిపారు.గడచిన 8 నెలల కాలంలో గుంటూరు జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది గంజాయి కార్యకలాపాలను నిర్మూలించడమే లక్ష్యంగా విస్తృత చర్యలు చేపట్టారని, దీనిలో భాగంగా గంజాయి సంబంధిత కార్యకలాపాలకు సంబంధించి 68 కేసులు నమోదు చేసి 395 మందిని అరెస్ట్ చేసామన్నారు. ఈ సందర్భంగా సుమారు 121.18 కేజీల డ్రై గంజాయిని, 1.47 లీటర్ల లిక్విడ్ గంజాయిని, 39.33 గ్రాముల మాదక ద్రవ్యాన్ని సీజ్ చేసామన్నారు. అదేవిధంగా తరచుగా మాధవ్యాల కార్యకలాపాలకు పాల్పడుతున్న 4 గురు వ్యక్తులపై పి ఐ టి ఎన్ డి టి ఎస్ యాక్ట్ కింద, ఇరువురి వ్యక్తులపై పీడీ యాక్ట్ కింద చర్యలు తీసుకోవడానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు.ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 230 సంకల్పం కార్యక్రమాలు నిర్వహించినట్లు ఎస్పీ పేర్కొన్నారు. కాగా గంగా ఈ కేసులో చురుకుగా దర్యాప్తు నిర్వహించిన అధికారులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అర్థమైందించి ప్రశంసా పత్రాలు అందజేశారు.

Printed , published and owned by Dr.B.ANIL KUMAR ,@ 407 tharnaka, Hyderabad, Telangana state.Published at DAIWIK PUBLICATIONS Pvt.Ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , warangal dist.telangana state , Editor Dr.B.ANILKUMAR ,RNI TELTEL/2021/81079,cell : 7702866885 , vijethatelugudaily@gmail.com.

# వ్యవసాయ మార్కెట్ యాడ్ వద్ద రైతు దీక్షను విజయవంతం చేయాలి

- రైతు పండించిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలి
- గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి



విజేత గజ్వేల్ : రైతుల వరి ధాన్యాని వెంటనే కొనుగోలు చేయాలని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ యాడ్ వద్ద రైతు దీక్ష చేపడుతున్నామని గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతుల జీవితాలతోచెలగాటమాడుతున్నారని రైతులను మోసం చేస్తున్నారని రైతుల పండించిన పంటలను కొనడం లేదని మండిపడ్డారు.పంటల కొనుగోలు ప్రక్రియ తెలంగాణ రాష్ట్రంలో తూతూ మంత్రంగా జరుగుతుందని తెలిపారు.ఎమ్మెస్పీ ధర నిర్ణయించడంలో కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం, తెలంగాణలో ఎంత ధాన్యం పండిందనే కేంద్రానికి నివేదిక అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫ్లవమయ్యాయని తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉండి మళ్ళీ రైతుల వద్దకు బీజేపీ రాష్ట్ర నాయకులు వచ్చి మొసలి కన్నీరు కార్చడం సిగ్గుమాలిన చర్య అంటూ గజ్వేల్ బిఆర్ ఎస్ ఇన్చార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు.రైతుల పంటను కొనుగోలు చేయాలని రైతులకు మద్దతుగా గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద రేపు బిఆర్ ఎస్ రైతు దీక్ష,వంటావార్పు నిర్వహిస్తాం అని ఆయన అన్నారు. ఒకటో తేదీన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మూసివేస్తాం అని రైతులను ఉత్తమ్ కుమార్ రెడ్డి రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని ప్రతాప్ రెడ్డి డిమాండ్ చేశారు. కేంద్రం ధాన్యం కొనుగోలు, ఎమ్మెస్పీ డిక్లేర్ చేయకపోవడం బాధాకరం అని రైతన్నల సమస్యలు కేంద్ర ప్రభుత్వానికి పట్టవని,కార్పొరేట్ బడా బాబులను రక్షించడమే నరేంద్ర మోడీ విధానమని మండిపడ్డారు,, రైతుల వద్దకు రాష్ట్ర బీజేపీ నేతలు వచ్చి మొసలి కన్నీరుకార్చడం ఏంటని ఆయన ప్రశ్నించారు. 45 డిగ్రీల ఎండలో రైతులు పిల్ల పాపలతో కొనుగోలు కోసం పడిగాపులు కాస్తున్నారని, కనీసం వారికి కనీస సౌకర్యాలను కూడా కల్పించలేని దౌర్భాగ్య ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండున్నర సంవత్సరాల్లో ఒక గోదాం కూడా కట్టలేదని కాంగ్రెస్ ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్గారికి రైతులంటే వెన్నుముక అని , బిఆర్ఎస్ పార్టీ పుట్టింది రైతుల కోసం అని బిఆర్ఎస్ పార్టీ వెంటనే రైతుల పార్టీ అని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గింజను కొనుగోలు చేయాలని మార్కెట్ వద్ద రైతు దీక్షకు బిఆర్ ఎస్ సిద్ధమైందని పేర్కొన్నారు.రైతు దీక్షకు ఆర్డీవో,కలెక్టర్, అధికారులు రావాలని,అధికారులు చొరవ చుపకపోతే రాజీవ్ రహదారిపై రాస్తారోకో నిర్వహిస్తాం అంటూ ప్రతాప్ రెడ్డి హెచ్చరించారు.కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలు బాధ్యతను విస్మరించి బాధ్యతారహితంగా వివక్ష చూపడం చాలా దారుణమని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు,ఎంబరి రామచంద్రం, అనంతుల ప్రశాంత్, పిఎసిఎస్ చైర్మన్లు బట్టు అంజిరెడ్డి, ఆలేటి ఇంద్రసేనారెడ్డి, యూత్ వి నాయకుడు జుబేర్ పాషా ఎంపీపీలు పాండుగౌడ్, రమేష్ గౌడ్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, అమరేందర్, మనోహరాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు శేఖర్, మాజీ ఎంపీటీసీ పొట్టోల శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కృష్ణారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, అర్జున్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని వివిధ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలి!

**- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి కి వినతిపత్రం అందజేత.!!**




విజేత,శివంపేట. శివంపేట మండలంలోని వివిధ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సువాసిని రెడ్డి, శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి కి వినతిపత్రం అందజేశారు. ముఖ్యంగా శివంపేట మండలంలో పెద్ద గొట్టిముక్ల, గోమారం, బిజిలి పూర్ సికింద్రాపూర్, చేన్నాపూర్, మనోరబాద్, మేడ్చల్ మీదుగా సికింద్రాబాద్ వరకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి కి వినతి పత్రం అందజేయడంతో పాటు విజ్ఞప్తి చేశారు. దీనికి సానుకూలంగా మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ అన్నారు.

## అన్నపూర్ణమ్మకు నివాళులు అర్పించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్



విజేత సందెపూడి : యడ్లపాడు మండలం సందెపూడి గ్రామ వాస్తవ్యులు చుండి నాగభూషణం తల్లి అన్నపూర్ణమ్మ నిన్న స్వర్గస్తులైనారు. ఈవిషయం తెలుసుకొని వారి స్వగృహం వద్ద ఉన్న వారి పార్థీవ దేహానికి నివాళులు అర్పించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ నాయుడు రమేష్...★ ఈకార్యక్రమంలో వారితో ★గుర్రం వీరరాఘవయ్య ,చుండు శ్రీనివాస్ గణేషునినాగయ్య ,మస్తాన్ నాగయ్య ,చుండి సుబ్బారావు ,తులం విజయరాజ్ తదితరులున్నారు.

## బజారు వీధిలో కొలువైన ఆంజనేయస్వామి, మహాగణపతిల వారికి ప్రత్యేక పూజలు



విజేత రామసముద్రం : మండల కేంద్రంలోని బజారు వీధిలో కొలువైన అతిపురాతన శ్రీ ఆంజనేయస్వామి, మహా గణపతి ఆలయాల్లో మంగళవారం ఆలయ పూజారి కులశేఖర్ బటర్ ఘనంగా పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయ శుద్ధి చేసి స్వామివారికి జలాభిషేకం పన్నీరు, గంధం, పాలు, పెరుగు లతో పంచామృతాభిషేకాలు, తమలపాకులహారం, పలురకాల పుష్పాలతో స్వామి వారిని అలంకరణ చేసి స్వామివారికి మంగళ హారతులు పట్టి భక్తులకు స్వామి వారిని దర్శనంకల్పించి, స్వామిని దర్శించుకున్న భక్తులకు ఆలయ అర్చకులు కులశేఖర్ బటర్ స్వామి తీర్థ ప్రసాధాలు అందజేశారు.

## ప్రశాంతంగా బక్రీద్ పండుగను జరుపుకోవాలి ఎస్సై హృషికేశవరెడ్డి



విజేత,రామసముద్రం : మండలంలోని ముస్లిం లు ప్రశాంతంగా బక్రీద్ పండుగను జరుపుకోవాలని ఎస్సై హృషి కేశవ రెడ్డి సూచించారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో హిందూ, ముస్లిం పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ బక్రీద్ పండుగ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా శాంతియుత వాతావరణలో పండుగను జరుపుకోవాలన్నారు. అదేవిధంగా శాంతి భద్రతలకు అటంకం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో ఎస్సై హృషికేశవ రెడ్డి,చలపతి నాయుడు, రామకృష్ణ మ నాయుడు, సుబ్రహ్మణ్యం నాయుడు, మైనారిటీ నాయకులు చాంద్,బాషా, బిజెపి పార్టీ అధ్యక్షులు ఇంజం ఆనంద్, డాక్టర్ నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి కృషి చేయాలి..

**- ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి సొసైటీ డైరెక్టర్లు గా శివకృష్ణ, దాసు, రాణి ప్రమాణ స్వీకారం...**





విజేత,భీమవరం : ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి డైరెక్టలు కృషి చేయాలని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి సొసైటీ డైరెక్టర్లు గా యర్రంశెట్టి శివకృష్ణ, సుంకర దాసు, కొనాల దొర్కా రాణి, డాక్టర్లు, అధికారులు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. చైర్మన్ గా ఎమ్మెల్యే అంజిబాబు వ్యవహరిస్తున్నారు. నూతనంగా నియమితులైన డైరెక్టర్లతో ఎమ్మెల్యే అంజిబాబు ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రభుత్వాసుపత్రి క్షేత్ర స్థాయిలో రోగులకు అందుతున్న వైద్య సేవలను, వసతులను స్వయంగా పరిశీలించాలని సూచించారు. ప్రభుత్వాసుపత్రి వచ్చే పేదలకు మెరుగైన వైద్యం అందించేలా ఆస్పత్రిలో అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. 11 మంది సభ్యులతో అభివృద్ధి సొసైటీ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, సభ్యులు నిరంతరం అందుబాటులో ఉంటూ ఆసుపత్రి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలన్నారు. దాతలను సమీకరించి ఆసుపత్రికి కావలసిన సదుపాయాలను సమకూర్చాలన్నారు. అనంతరం ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి సొసైటీ డైరెక్టర్లు యర్రంశెట్టి శివకృష్ణ, సుంకర దాసు, కొనాల దొర్కా రాణి లను అభినందించి సత్కరించారు. కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, ఎఎంసి చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు, కూటమి పార్టీ రాష్ట్ర నాయకులు, కూటమి పార్టీ పట్టణ, మండల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యకర్తలు, అభిమానులు, వీర మహిళలు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగ ముస్తాబైన ఈద్గా మైదానాలు



విజేత, రామసముద్రం : మండల కేంద్రం, చెంబకూరు,గొల్లపల్లె ఈద్గా మైదానాలు గురువారం బక్రీద్ పండుగ సందర్భంగా మండలంలోని తిరుమలరెడ్డిపల్లె, చెంబకూరు, గొల్లపల్లె, కేసీ పల్లె, ఆర్ నడింపల్లె, ఊలపాడు ముస్లిం సోదరులు ప్రార్ధనలు చేసేందుకు ఈద్గా ముస్తాబైంది, ముస్లిం సోదరులు ప్రార్ధనచేసుకోవడానికి వచ్చే వారి కోసం షామియాన మంచి నీటి వసతి ఏర్పాట్లు చేసిన ముత్వల్లి సిరాజ్ బాషా, మసీద్ కమిటీ సభ్యులు, ముస్లిం పెద్దలు తదితరులు.

# వడదెబ్బకు జివిఎంసి డ్రైవర్ మృతి



విజేత విశాఖ బ్యూరో : ప్రస్తుతం వాతావరణం తొ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు,ఎండ తీవ్రత చాలా తీవ్రంగా ఉంది విశాఖ లొ వడదెబ్బ కు గురై వడ్లపూడి సివిల్ సప్లయ్ గొడౌన్ లొ డ్రైవర్ గా పనిచేస్తున్న కరణం రాజు కుప్పకూలి మృతి చెందాడు,సహ ఉద్యోగి మంచినీళ్లు అందించె లోపె మృతి చెందడం బాధాకరమే అంటూ సహోద్యోగులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

# గొల్లవానితిప్ప గ్రామంలో ఏర్పడిన తాగునీటి సమస్యకు జనసైనికులు నీటి సరఫరా



విజేత, గొల్లవానితిప్ప ; ఇది ఏ ఒక్క వ్యక్తి స్వలాభం కోసం చేసిన పని కాదు ఇది గ్రామంలోని జనసేన కమిటీ మరియు జన సైనికులు సహాయ సహకారాలతో ఈ మంచినీటి సరఫరా గత ఎనిమిది రోజులుగా గ్రామంలో సాగుతుందిఇటువంటి మంచి కార్యక్రమం గ్రామ జనసేన పార్టీ మరింత ముందుకు తీసుకెళ్లబోతుంది ఎవరి స్వలాభం కోసం కాదు

# పరిచయం అక్కర్లేని దర్శకులు రాఘవేంద్రరావు..

- వెండి తెరపై రాఘవేంద్ర రావు ఒక్కో చిత్రం ఒక్కో కళా ఖండం....
- శతాధిక చిత్రాల తెలుగు సినిమా దర్శకుడు రాఘవేంద్రరావుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన అఖిల భారత శోభన్ బాబు సేవా సమితి కన్వీనర్ భట్టిప్రోలు, రాఘవేంద్రరావు అభిమాని బొండా



విజేత,భీమవరం : వెండి తెరపై దర్శకేంద్రులు రాఘవేంద్రరావు ఒక్కో చిత్రం ఒక్కో కళా ఖండమని, పరిచయం అక్కర్లేని దర్శకులు రాఘవేంద్రరావు అని అఖిల భారత శోభన్ బాబు సేవా సమితి కన్వీనర్ భట్టిప్రోలు శ్రీనివాసరావు అన్నారు. సృజనాత్మక దర్శకుడు రాఘవేంద్రరావు పుట్టినరోజు సందర్భంగా వారితో ఉన్న మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. బొండా రాంబాబు మాట్లాడుతూ తొలి చిత్రం శోభన్ బాబుతో చేశారని, 'బొబ్బిలి బ్రహ్మన్న', 'అల్లరి ప్రియుడు', 'పెళ్లిసందడి', 'అన్నమయ్య' చిత్రాలకి ఉత్తమ దర్శకుడిగా నంది పురస్కారాలు స్వీకరించారని, రొమాంటిక్ కామెడీ, ఫాంటసీ, మెలోడ్రామా, యాక్షన్ థ్రిల్లర్, జీవిత కథలు ఇలా ఆయన వెండితెరపై టచ్ చేయని అంశం లేదన్నారు. 2014లో ఎన్టీఆర్ జాతీయ పురస్కారం, బిఎన్ రెడ్డి జాతీయ పురస్కారం పురస్కారాల్ని అందుకొన్నారని, సినిమా అంతా ఒక ఎత్తైతే పాటలు మరో ఎత్తు అనేలా ఆయన దర్శకత్వం సాగుతుంటుందేన్నారు. పువ్వులు, పండ్లు.. సంగీత వాయిద్యాలను ఇలా ప్రతి వస్తువు ఆయన సినిమా కోసం మరింత అందంగా ముస్తాబైపోతాయన్నారు. రాఘవేంద్రరావు మరెన్నో పుట్టినరోజు వేడుకలను జరుపుకోవాలని కోరుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఓలేటి శ్రీనివాసగుప్తా, కనగర్ల విజయ రామకృష్ణ పాల్గొన్నారు

# నేడు టిడిపి హైబ్రిడ్ వర్చువల్ మహానాడు..






విజేత,భీమవరం ; క్లస్టర్ స్థాయిలో జరగనున్న టిడిపి మహానాడు సమావేశాల విజయవంతానికి పార్టీ కార్యకర్తలు, నాయకులు అందరు కలిసి కట్టుగా పని చేయాలని టిడిపి రాష్ట్ర మాజీ కోశాధికారి మెంటే పార్ధసారధి, రాష్ట్ర కృష్ణ బలిజ పూసల కార్పొరేషన్ చైర్మన్ డా గంటా త్రిమూర్తులు అన్నారు. మాజీ ఎంపీ భీమవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ తోట సీతారామలక్ష్మి ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు మద్దుల రాము, చెల్లబోయిన గోవింద్ ఆధ్వర్యంలో భీమవరం కృష్ణదేవరాయ కళ్యాణ మండలంలో జరగనున్న హైబ్రిడ్ వర్చువల్ మహానాడు ఏర్పాట్లను మంగళవారం క్లస్టర్ కన్వీనర్ మైలబత్తుల ఐజాక్ బాబు, ఓ కన్వీనర్ పాపోలు ఏడుకొండలు కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 27,28 తేదీల్లో భీమవరం నియోజక వర్గంలో హైబ్రిడ్ వర్చువల్ మహానాడు కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని, ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం వరకు మహానాడు కార్యక్రమం జరుగుతాయన్నారు. క్లస్టర్ ఇన్ ఛార్జ్ మైలబత్తుల ఐజాక్ బాబు మాట్లాడుతూ టిడిపి బలం, త్యాగం, క్రమశిక్షణ, సంస్థాగత స్ఫూర్తికి మహానాడు ప్రతిబింబమని, మహానాడు తొలిరోజు కార్యక్రమం ఉదయం 9 గంటలకు ప్రారంభమై సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతుందన్నారు. తొలుత ఎన్టీఆర్ నివాళులర్పించి, తెలుగుతల్లి గీతాలాపనతో కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని, మొదటి సెషన్ గంటన్నర పాటు జరిగాక 15 నిమిషాల విరామం, మరో గంటన్నర రెండో సెషన్ తర్వాత భోజన విరామం ఉంటుందన్నారు. అందరూ ఈ మహానాడు కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో గనిరెడ్డి త్రినాథ్, పాపోలు ఏడుకొండలు, గొలగని రమేష్, విజ్జురోతి రాఘవులు, గునుపాటి తిరుపాల్, మల్లువలస రాము, నేలపాటి రవి, విజ్జిరోతి త్రిమూర్తులు, కొప్పర్తి నాగబాబు, ద్వారపూడి ఆంజనేయులు, బొమ్మిడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నోముల అక్రమ నిర్మాణాలపై సర్పంచ్, కార్యదర్శి కి షోకాజ్ నోటీసు జారీ

## - కార్యదర్శి ని వేరే మండలానికి బదిలీ

విజేత, మంచాల :– మంచాల మండలం పరిధిలో ఉన్న నోముల గ్రామ పంచాయతీ పరిధిలో అక్రమ నిర్మాణాల అంశం అధికారుల దృష్టికి వచ్చింది.సర్వే నెం.33 లో (5) ఐదు అనధికారిక నిర్మాణాలు కొనసాగుతున్నట్లు నిర్ధారణ కావడంతో వాటిని అడ్డుకోవాల్సిన బాధ్యతలో గ్రామ పంచాయతీ యంత్రాంగం నిర్లక్ష్యం వహించినట్టు తేలింది. ఈ నేపథ్యంలో నోముల గ్రామ పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్‌కు తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం ఎందుకు చర్యలు తీసుకోకూడదో వివరణ కోరుతూ జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. అలాగే విధుల పట్ల అలసత్వం చూపిన కారణంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి వి.సుభద్రాదేవిని ఇతర మండలానికి బదిలీ చేశారు. ఇదే సమయంలో నోముల గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాల పై చట్టప్రకారం చర్యలు చేపట్టి పూర్తి నివేదిక అందజేయాలని గ్రామ పంచాయతీతో పాటు మంచాల మండల పంచాయతీ అధికారికి ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఇక పై అక్రమ నిర్మాణాల విషయంలో ఏమాత్రం సహనం ఉండదని స్పష్టం చేశారు.



పత్రిక ప్రకటన

రంగారెడ్డి జిల్లాలోని మంచాల మండలం నోముల గ్రామ పంచాయతీ పరిధి లోని సర్వే నెం.33 లో (5) అనధికారిక అక్రమ నిర్మాణాలను గుర్తించి, వాటిని నిరోధించడంలో నోముల గ్రామ పంచాయతీ కార్యదర్శి మరియు సర్పంచ్ లు విఫలమయినందున వారిపై తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం ఎందుకు చర్యలు తీసుకోకూడదో వివరణ కోరుతూ షో కాస్ నోటిస్ లు జారీ చేయడం జరిగినది. మరియు నోముల గ్రామ పంచాయతీ కార్యదర్శి అయిన శ్రీమతి V. సుభద్ర దేవి గారిని వేరే మండలానికి బదిలీ చేయడం జరిగినది. అలాగే నోముల గ్రామ పంచాయతీ లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం తగిన చర్య తీసుకొని నివేదికను సమర్పించవలసిందిగా నోముల గ్రామ పంచాయతికి మరియు మండల పంచాయతీ అధికారి, మంచాల మండలం గారికి తగిన ఆదేశాలు ఇవ్వడం జరిగినది.

జిల్లా పంచాయతీ అధికారి,
రంగారెడ్డి జిల్లా